# మనం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల, నారాయణ పేట, వనపర్తి

మంగళవారం | 20 | అక్టోబర్ | 2026 | పేజీలు 13 | www.manamepaper.com






## నేడు సీఎం పర్యటనకు

# ఏర్పాట్లు పూర్తి

### భద్రత, మౌలిక వసతుల కల్పనలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**సీఎం పర్యటన ప్రాంతాలను అణువణువునా పరిశీలించిన సీఎం భద్రతాధికారులు**

**కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ క్షేత్రస్థాయిలో పరిశీలన**





రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేడు మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలంలోని సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం అయిన కొండారెడ్డిపల్లిలో నిర్వహించే దసర వేడుకల్లో పాల్గొననున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటన ఏర్పాట్లను పూర్తి చేసిందని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి పొరపాట్లు, ఇబ్బందులు తలెత్తకుండా భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఉమ్మడి మహబూబ్ నగర్, (వంగూర్) అక్టోబర్ 19 (మనం బ్యూరో) : ఈ మేరకు ముఖ్యమంత్రి భద్రతాధికారులు, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ముఖ్యమంత్రి సోదరుడు కృష్ణా రెడ్డిలు సోమవారం కొండారెడ్డిపల్లిని సందర్శించి పర్యటన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కొండారెడ్డిపల్లిలో దసర పండుగ వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొననున్నారు. ముందుగా గ్రామంలోని ఈ సందర్భంగా కట్ట మైసమ్మ దేవాలయం, ఆంజనేయ స్వామి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం దసర సంప్రదాయంలో భాగంగా గ్రామ సరిహద్దులో ఉన్న జమ్మి చెట్టు వద్దకు

- మిగతా 2లో..





## టీజీపీఎస్సీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

24, 26 తేదీల్లో ఆన్‌లైన్ పరీక్షలు.. 640 మంది అభ్యర్థులు

పరీక్షల్లో ఎలాంటి లోపాలకు తావివ్వొద్దు: చైర్మన్ బుర్ర వెంకటేశం

కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, పటిష్ట భద్రత కల్పించాలి

అధికారులకు అదనపు కలెక్టర్ హరిప్రియ ఆదేశాలు

12

### ఇది కాలం తెచ్చిన కరువు కాదు..

# కాంగ్రెస్ తెచ్చిన కరువు

రేవంత్ అసమర్థతతోనే రైతుల పంటలు ఎండిపోతున్నాయి

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



వివరాలు 2లో..

# నేడు సీఎం పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి

మొదటి పేజీ తరువాయి

పాదయాత్రగా వెళ్లి ప్రత్యేక పూజలు చేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఆయా ప్రాంతాల్లో అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి భద్రతాధికారులు, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఐడబ్ల్యూఓ ఎస్పీ రామ్ చందర్ తదితరులు కొండారెడ్డిపల్లిలో ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను పరిశీలించారు. ఆలయాలు, జమ్మి చెట్టు వద్ద నిర్వహించనున్న కార్యక్రమాల ప్రదేశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా చర్యలు, వాహనాల రాకపోకల నిర్వహణ, ప్రజల రాకపోకలకు అవసరమైన మార్గాలు, కార్యక్రమాల ప్రాంగణాల్లో కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల పురోగతిని పరిశీలించి, పూర్తిచేయాల్సిన పనులపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం కొండారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన ముఖ్యమంత్రి పర్యటన భద్రతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, దేవ సహాయం,తదితరులతో కలిసి వివిధ శాఖల అధికారులతో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా చేపట్టాల్సిన పనులు, అధికారులకు అప్పగించిన బాధ్యతలు, ఏర్పాట్ల ప్రస్తుత స్థితిగతులను సమీక్షించారు. పర్యటనకు అవసరమైన పనులను సకాలంలో పూర్తి చేయడంతో పాటు, వివిధ శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి భద్రతాధికారులు సూచించారు. సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ప్రతి శాఖ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లతోపాటు పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, రవాణా సదుపాయాలు, పర్యటన ప్రాంతాల పరిశుభ్రత, కార్యక్రమాల ప్రాంగణాల సిద్ధతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కొండారెడ్డిపల్లి గ్రామానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. చేపట్టిన పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఏర్పాట్లలో ఏవైనా సమస్యలు ఎదురైతే చివరి నిమిషం వరకు వేచి చూడకుండా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పోలీసు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌కు, సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమాల నిర్వహణ సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఏవైనా లోటుపాట్లు గుర్తిస్తే తక్షణమే సరిదిద్దాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి భద్రత అధికారి శ్రీధర్ రెడ్డి, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయికి చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు



వనపర్తి, అక్టోబర్ 20 (మనం ప్రతినిధి) : రేవంత్ ప్రభుత్వ అసమర్ధ పాలన వల్లే రైతుల పంటలు కళ్ల ముందే ఎండిపోతున్నాయని, ఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. వనపర్తి మండలం పెద్దగూడెం తండాలో కరెంట్ కోతలతో 150 ఎకరాల్లో నిలువునా ఎండిపోయిన వరి పంటలను ఆయన సోమవారం బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఎకరాకు రూ. 25 వేలు పెట్టుబడి పెట్టామని, ఏపుగా వచ్చిన పంట కరెంట్ లేక కళ్ల ముందే ఎండిపోయిందని రైతులు రూప్లానాయక్, దేశానాయక్, చందునాయక్, దూద్యానాయక్ లు కన్నీటి పర్యంతమవుతూ తమ గోడును ఆయన ముందు వెళ్లబోసుకున్నారు. మహిళా రైతులు కూడా తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో ఈ ప్రాంతంలోని 96 మంది గిరిజన రైతులకు పట్టాలిచ్చి, అటవీ ప్రాంతంలో రెండు చెరువులు నిర్మించి బోర్లు రీచార్జ్ అయ్యేలా చేశామన్నారు. ఇంకా 56 మందికి పట్టాలివ్వాల్సి ఉందని, నేటికీ శ్రీశైలంలో 70 టీఎంసీల నీళ్లున్నా పాలమూరు, కేఎల్ఐ పంపులు నడపలేకపోతున్నారని, గోదావరి, కృష్ణా జలాల్లో 100 టీఎంసీలను ఆంధ్రాకు తరలించారని ఆరోపించారు. బొగ్గు లేదంటూ అసమర్ధ మాటలు చెబుతున్నారని, రాష్ట్రవ్యాప్తంగా వందల ఎకరాల్లో వానాకాలం పంటలు ఎండిపోతున్నాయని, వెంటనే సమీక్షించి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు అధైర్యపడొద్దని, అండగా ఉండి ప్రభుత్వంతో పోరాడతామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, కె.మాణిక్యం, రఘువర్ధన్ రెడ్డి, రవిప్రకాష్ రెడ్డి, ధర్మానాయక్, మాధవ్ రెడ్డి, సునీల్ వాల్మీకి, శంకర్ నాయక్, చిట్యాల రాము, నారాయణ నాయక్, టీక్యా నాయక్, గోవిందు నాయక్, అలీం తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 21 నుంచి ఉచిత బ్యాంకింగ్, బీమా శిబిరాలు

## డిసెంబర్ 31 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక శిబిరాలు

### కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, అక్టోబర్ 19, మనం ప్రతినిధి : జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్, బీమా సేవలను చేరువ చేసేందుకు ఈ నెల 21 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల పరిధిలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ శిబిరాల ద్వారా ప్రజలకు పలు ప్రభుత్వ ఆర్థిక భద్రతా పథకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన కింద బ్యాంకు ఖాతాల ప్రారంభం, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా జీవిత బీమా, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించనున్నారు. అసంఘటిత రంగ కార్మికులకు అటల్ పెన్షన్ యోజనలో నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తారు. అదేవిధంగా జన్‌ధన్ ఖాతాలకు సంబంధించిన కేవైసీ, రీ-కేవైసీ నవీకరణ, పొదుపు ఖాతాల్లో నామినీల నమోదు, ఇతర బ్యాంకింగ్ సేవల పునరుద్ధరణ వంటి సదుపాయాలను బ్యాంకు అధికారుల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలోనే అందించనున్నారు. శిబిరాల నిర్వహణపై ప్రజలకు ముందస్తుగా సమాచారం అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ వార్డు అధికారులు శిబిరాలకు ముందు రోజు దండోరా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. జిల్లా అధికారులు, శాఖాధిపతులు, బ్యాంకు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్ణీత షెడ్యూల్ ప్రకారం శిబిరాలను విజయవంతం చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బ్యాంకింగ్ సేవలతో పాటు బీమా, పెన్షన్ పథకాల ప్రయోజనాలను పొందాలని కలెక్టర్ ఖుష్బూ గుప్తా కోరారు.



# యువత మత్తుకు దూరమై.. క్రీడలకు చేరువ కావాలి

## చదువుతోపాటు క్రీడల పట్ల యువత ఆసక్తి పెంచుకోవాలి

### కొత్తకోట సీఐ ఓడీ రమేష్

పెద్దమందడి, అక్టోబర్ 20 (మనం ప్రతినిధి) : పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా యువత డ్రగ్స్ బారిన పడకుండా అవగాహన కల్పించే ఉద్దేశంతో పెద్దమందడి పోలీస్ స్టేషన్ ఆవరణలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి ఆదేశాల మేరకు సీఐ ఓడీ రమేష్,ఎస్సై జలంధర్ రెడ్డిలు క్రీడా పోటీలను ప్రారంభించారు. తెలంగాణ పోలీస్ శాఖ, యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఇచ్చిన "మత్తు లేని యువతే.. ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది" అనే సందేశంతో ఈ టోర్నీని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఓడీ రమేష్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని పిలుపునిచ్చారు. క్రీడల వల్ల క్రమశిక్షణ, పట్టుదల, జట్టుగా పనిచేసే తత్వం, స్నేహభావం పెరుగుతాయని, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని తెలిపారు. మండల వ్యాప్తంగా నిర్వహించిన ఈ పోటీల్లో పలు గ్రామాల యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఫైనల్‌లో చిన్నమందడి జట్టు ప్రథమ బహుమతి సాధించి రూ. 7777 నగదు అందుకోగా,మద్దిగట్ల జట్టు ద్వితీయ బహుమతి గెలుపొంది రూ. 5116 అందుకున్నారు. విజేతలకు సీఐ ఓడీ రమేష్, ఎస్సై జలంధర్ రెడ్డి బహుమతులు అందజేసి అభినందించారు. అలాగే టోర్నీలో భాగంగా నిర్వహించిన జర్నలిస్టులు - పోలీసుల మధ్య వాలీబాల్ మ్యాచ్ ఆసక్తికరంగా సాగగా, జర్నలిస్టుల జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ గోపాల్ చారి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఈశ్వర్, అమరేందర్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, శివకుమార్ ఆచారి, పి. ప్రవీణ్ కుమార్ రెడ్డి, స్థానిక సర్పంచ్ భర్త రవికుమార్, ఏసీటీఓ పి. ప్రసన్న కుమార్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, వివిధ గ్రామాల యువకులు పాల్గొన్నారు.



# ఫిర్యాదులో లేనిది.. కలెక్టర్ లేఖలో ఎలా వచ్చింది!?

**పోలీసులకు చెప్పనిది.. కలెక్టర్‌కు రాసిందెందుకు?**

**దళితులపై ప్రేమెంత.. రాజకీయమే అంత!**

**నిరంజన్ రెడ్డిపై కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఎదురుదాడి**



వనపర్తి అక్టోబర్ 20 (మనం ప్రతినిధి) : బాధితుడి ఫిర్యాదులో లేని పదాలు కలెక్టర్‌కు ఇచ్చిన వినతి పత్రంలోకి ఎలా వచ్చాయి? పోలీసులకు చెప్పని విషయాలను కలెక్టర్ లేఖలో రాయాల్సిన అవసరం ఏమొచ్చింది? మంగంపల్లి ఘటనను అడ్డం పెట్టుకుని దళితులపై ప్రేమ ఒలకబోస్తున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి రాజకీయ కుట్రను కాంగ్రెస్ ఎస్సీ సెల్ నేతలు సూటిగా ప్రశ్నించారు. సోమవారం

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్ నేతృత్వంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నేతలు నిరంజన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. బాధితుడు సుధీర్ పెద్దమందడి పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదులో ఎక్కడా కులాన్ని కించపరిచే పదాల ప్రస్తావన లేదని, అదే అంశం నిరంజన్ రెడ్డి రాజముద్ర కలిగిన తన లెటర్ ప్యాడ్‌పై కలెక్టర్‌కు ఇచ్చిన వినతి పత్రంలో 'మాదిగ కొడకా' అంటూ ఎలా వచ్చిందని వెల్టూరు కు చెందిన డీఎస్ మహేష్ మాదిగ నిలదీశారు. ఫిర్యాదులో లేని మాటలను సృష్టించి దళితులను అవమానించింది నిరంజన్ రెడ్డేనని, ఆయనపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలో లేకపోయినా తన లెటర్ ప్యాడ్ పై రాజముద్ర వేసుకోవడం చట్ట వ్యతిరేకమని చెప్పారు. లెటర్ ప్యాడ్ అంశాన్ని రాష్ట్ర శాసనసభ, చీఫ్ సెక్రెటరీ, డిజిపి, ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

**అసలు జరిగిందేమిటి? పెద్దమందడి మండలం**

మంగంపల్లి గ్రామంలో నూతన ఆలయ నిర్మాణం కోసం పాత గుడిని తొలగిస్తున్న క్రమంలో గ్రామానికి చెందిన సుధీర్ తన కుటుంబంతో కలిసి ఈ నెల 12న ఆలయ ప్రవేశం చేసి ఆ సంతోషాన్ని సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఆ తర్వాత కొందరు అగ్రకులస్తులు ఒక రోజు ఆగితే బాగుండేదంటూ అభ్యంతరం వ్యక్తం చేయడంతో వివాదం మొదలైంది. ఆ మరునాడు దళిత సంఘాలు గ్రామానికి చేరుకొని సుధీర్ పై కుల వివక్షకు పాల్పడిన నిందితులపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేయడంతో ఎమ్మెల్యే మేఘారెడ్డి స్పందించి 13న జిల్లా ఎస్పీ, డీఎస్పీలతో మాట్లాడి అట్రాసిటీ కేసులు పెట్టించారని నేతలు స్పష్టం చేశారు.

**దళిత ద్రోహి ఎవరు?**

దళితుల ఆత్మగౌరవం గురించి మాట్లాడే అర్హత నిరంజన్ రెడ్డికి లేదని, దళితుడు దగ్గరికి వస్తే ముక్కు మూసుకోవడం, చేయి కలిపితే చేయి కడుక్కోవడం ఆయన నైజమని విమర్శించారు. దళితులపై ప్రేమ ఉంటే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలే తప్ప, వారి ఆత్మగౌరవాన్ని రాజకీయ పావుగా వాడుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ము వెంకటస్వామి మాట్లాడుతూ కుల వివక్షను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, దళితుల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకునే రాజకీయాలను తిప్పికొడతామని హెచ్చరించారు. జిల్లా అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్ మాట్లాడుతూ తాము స్వయంగా మంగంపల్లి వెళ్లి విచారించామని, ఎమ్మెల్యే ఇష్టదైవమైన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 40 ఏళ్లుగా దళితుడే పూజారిగా ఉన్నారని, ఎమ్మెల్యేకు కుల వివక్ష లేదని దళిత పూజారి స్వయంగా చెప్పారని తెలిపారు. గతంలో నేరెళ్లలో దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి చావుకు కారణమైనప్పుడు, అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేసినప్పుడు నిరంజన్ రెడ్డి ఎందుకు నోరు మెదపలేదని నిలదీశారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే మేఘారెడ్డిపై బురదజల్లుతున్నారని, దళితులతో రాజకీయం మానుకోవాలని హితవు పలికారు.

సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కొంకి వెంకటేష్, మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గంధం రాజశేఖర్, మెంటెపల్లి రాములు, గట్టు మన్నెం, చిరంజీవి, మిద్దె రాములు, వడ్డేమాన్ శివ, పెబ్బేరు ద్వారపోగు శివ, శ్రీరంగాపూర్ రంజిత్, గోర్ల అనిల్ కుమార్, రమేష్, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సద్దుల సంబురం!

**తిరక్క పూలతో కూడమి మురువంగా**

**తెలంగాణ సాంస్కృతి అద్దం పట్టేలా**

**రంగురంగుల పూలతో బతుకమ్మ అలంకరణ**

**ఆటపాటలతో కోలా హలం ..**

**జిల్లా ఎం సి హెచ్ ఆసుపత్రిలో ఆయుధ పూజ**

**బతుకమ్మ పాటలతో మార్మోగిన ఎం సి హెచ్**



ఉమ్మడి గోపాలపేట అక్టోబర్:19( మనం న్యూస్ ) తెలంగాణ సాంస్కృతి ఉట్టిపడేలా ఆడపడుచులు రంగురంగుల వస్త్రాలు ధరించి తీరొక్క పూలతో పుడమిమురియంగా రంగురంగుల సద్దుల బతుకమ్మను తయారుచేసి బతుకమ్మ సంబురాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. వనపర్తి జిల్లాలోని నర్సింగాయపల్లి సమీపంలో ఉన్న (ఎం సి హెచ్ ) మాతా శిశు ఆరోగ్య కేంద్రం లో వైద్య సిబ్బంది హెచ్ ఓ డి, డాక్టర్స్, నర్సింగ్ సిస్టర్స్ ఏఎన్ఎం, వైద్య సిబ్బంది. కలసి బతుకమ్మ సంబరాలను వైభవంగా జరుపుకున్నారు. ముందుగా ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్, లేబర్ థియేటర్లో ఆపరేషన్ యంత్రాలు, పనిముట్ల కు ఆయుధ పూజలు తదితర ప్రత్యేక కార్యక్రమాలు వైభవంగా చేశారు. ఆయుధ పూజలు సూపరింటెంట్ డాక్టర్ చంద్రమోహన్, ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ కిరణ్ మై దేవిని, డాక్టర్ అరుణ జ్యోతి, ఆర్ ఎం ఓ లు డాక్టర్ శివప్రసాద్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి డాక్టర్ బంగారయ్య డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ మన్విత డాక్టర్ ప్రియాంక,ఓటీ థియేటర్ నర్సింగ్ సిస్టర్ సుమిత్ర హెచ్ ఓ డి లు డాక్టర్ రజిని డాక్టర్ విజయలక్ష్మి లో ఆయుధ పూజలో పాల్గొని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం డాక్టర్ కిరణ్ మై దేవిని, సద్దుల బతుకమ్మను తలపై పెట్టుకుని ఆసుపత్రి ఆరుబయట ప్రతిష్టించారు. సద్దుల బతుకమ్మకు పూజలు చేసి బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు వైద్య సిబ్బందితో కలిసి ప్రతి ఒక్కరు పెద్దలు పిల్లలు బతుకమ్మ పాటలు అలరించారు. బతుకమ్మ పాటలతో ఎంతో రమణీయంగా గానాలు ఆలపిస్తూ ఆటపాటలతో పలువురిని ఉత్తేజపరిచారు. వనపర్తి జిల్లాలో ఈఎంసిహెచ్ ఆసుపత్రిలో జరిగే సద్దుల బతుకమ్మ సంబరాలకు ముఖ్యమైన నాయకులు అధికారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సద్దుల బతుకమ్మ సంబరాలను వైభవంగా నిర్వహించారు. సంధ్య సమయంలో బతుకమ్మ సంబరాలను ముగించి పోయిరావమ్మ బతుకమ్మ అంటూ తలపై సద్దుల బతుకమ్మను పెట్టుకొని చెరువులో నిమజ్జనం చేసేందుకు తరలారు నిమజ్జనంలో వైద్య సిబ్బంది ఎం పి హెచ్ డబ్ల్యు స్టూడెంట్స్ సిబ్బంది నిమజ్జనంలో పాల్గొన్నారు.



## బంగారం లాంటి ఆకుతో పాటు..

# బంగారం జాగ్రత్తలు కూడా తీసుకోండి

**- సీఐ అశోక్ రెడ్డి**

నాగర్ కర్నూల్ (మనం అక్టోబర్ 19 ): దసరా పండుగను పురస్కరించుకుని నాగర్ కర్నూల్ మినీ ట్యాంక్ బండ్ పైన ఉన్న జమ్మి చెట్టు వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేశారు. జిల్లా నలుమూలల నుండి ప్రజలంతా అలాయ్ బలాయ్ తీసుకోవడానికి అక్కడికే తరలివస్తున్న నేపథ్యంలో నాగర్ కర్నూల్ సీఐ అశోక్ రెడ్డి భద్రతా సూచనలు చేశారు. బంగారం లాంటి జమ్మి ఆకును పంచుకునే ఈ సమయంలో, ఇంట్లో ఉన్న బంగారం జాగ్రత్తలు కూడా తీసుకోవడం మర్చిపోవద్దని ఆయన ప్రజలను కోరారు. పండుగ వేళ చాలా ఇళ్లు తాళం వేసి ఉండటంతో దొంగల బెడద ఉంటుందని, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మినీ ట్యాంక్ బండ్ పరిసరాల్లో విపరీతమైన రద్దీ ఉండటం వల్ల చిన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారి చేయి వదలవద్దని, వారి జేబులో తల్లిదండ్రుల ఫోన్ నంబర్ ఉంచాలని తెలిపారు. అలాగే జేబు దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలందరూ పోలీసు వారికి సహకరించి పండుగను ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని, ఏదైనా అనుమానాస్పద సంఘటన కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని సీఐ అశోక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



# మాగనూర్ స్మశానానికి దారెక్కడ

మాగనూర్ అక్టోబర్ 19(మనం న్యూస్) : మాగనూర్ మండల కేంద్రంలో స్మశానం కు వెళ్ళడానికి మాగనూర్ పెద్ద వాగులో నుండి వెళ్ళాలి. వాగులో ఇసుక తీయడం వలన గుంతలు ఏర్పడి నీటితో నిండి ఉండడం వలన స్మశానం కు వెళ్ళడానికి చాలా అవస్థలు పడుతున్నారు. ఆ గుంతలో పడి పిల్లలు, యువకులు చనిపోయారు. దీనిపై సర్పంచ్ మరియు అధికారులు చర్యలు చేపట్టాలని బాలరాజ్ (డి వైఎఫ్ఐ) ప్రజావాణి లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రఘు, నరేష్, నరసింహ, నాయుమ్, మరియు సాకేత్ పాల్గొన్నారు.





# దుర్గమ్మ కరుణా కటాక్షాలు ప్రజలపై ఉండాలి

## నవరాత్రి ఉత్సవాల్లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

## మహిళల అపూర్వ స్వాగతం

### బతుకమ్మ ఆడి బాలికలను మహిళలను ఉత్సాహపరిచిన మాజీ మంత్రి

గోపాల్ పేట అక్టోబర్:19( మనం న్యూస్) : దుర్గామాత కరుణ ప్రజలందరికీ ఉండాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం 9వ రోజు సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ. మన సంస్కృతి సాంప్రదాయాలలో దుర్గామాత నవరాత్రి వేడుకలు అత్యంత ప్రతిష్టాత్మకం అని అన్నారు.దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా సౌభాగ్యంగా ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు గౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించి సన్మానించారు.అనంతరంవేదపండితులు ఆశీర్వచనం ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం చిన్నారులు మహిళలతో కలిసి నిరంజన్ రెడ్డి పాటలు పాడుతూ అలరించారు. అదేవిధంగా మండలంలోని పొలికేపాడు,బుద్దారం గ్రామాలలో దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంట సర్పంచ్ కర్రోళ్ళ.స్వప్న భాస్కర్,పార్టీ అధ్యక్షులు బి.బాలరాజు,రాజేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# మహిషాసుర మర్దినిగా అంబా భవానీ మాత దర్శనం

## వైభవంగా శివపార్వతుల కల్యాణం

## భక్తిశ్రద్ధలతో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

### ఆధ్యాత్మిక శోభతో ఆలయాలు

కొత్తకోట, అక్టోబర్ 19 (మనం న్యూస్): పట్టణ కేంద్రంలోని శ్రీ భవానీ శంకర దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజైన సోమవారం శ్రీ అంబా భవానీ మాతను మహిషాసుర మర్దిని దేవిగా సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. సింహవాహినిగా దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది.ఇదే సందర్భంగా ఆలయ అర్చకులు సదాశివయ్య , ఆనందయ్య , నాగరాజు , నవీన్ గార్లు శ్రీ శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని కూడా భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. వేద



మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ శివపార్వతుల కల్యాణ ఘట్టం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. కల్యాణాన్ని తిలకించిన భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందారు.

హిందూ సంప్రదాయంలో శివపార్వతుల కల్యాణం దాంపత్య అనురాగానికి, పరస్పర విశ్వాసానికి, కుటుంబ ఐక్యతకు ప్రతీకగా భావిస్తారు.దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు, శివపార్వతుల కల్యాణ మహోత్సవంతో ఆలయంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు దాతల సహకారంతో ఆలయ నిర్వాహకులు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు మహేష్ , ప్రసాద్, అనీల్, శ్రీధర్, శ్వేత, శిరీష, పల్లవి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# పేదరికాన్ని జయించి.. ఎంబీబీఎస్ సీటు సాధించిన శ్రావణి

ఉప్పునుంతల, అక్టోబర్ 19 (మనం న్యూస్) : ఆర్థిక ఇబ్బందులు వెక్కిరించినా, తొలి ప్రయత్నంలో ఎదురైన వైఫల్యం నిరుత్సాహపరచినా.. పట్టువదలని సంకల్పంతో శ్రమించి వైద్య విద్యకు ఎంపికైంది ఓ గ్రామీణ విద్యార్థిని. ఉప్పునుంతల మండలం కొరటికల్ గ్రామానికి చెందిన గుడ్ల నర్సైదులు, లక్ష్మీదేవి దంపతుల కుమార్తె శ్రావణి నీట్ ప్రవేశ పరీక్షలో సత్తా చాటి ఎంబీబీఎస్ సీటు దక్కించుకుంది. రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబమైనప్పటికీ, కూతురి ఉన్నత విద్యాభ్యాసం కోసం తల్లిదండ్రులు శ్రమకోర్చి అండగా నిలిచారు.



చిన్నతనం నుంచే చదువులో ప్రతిభ కనబరిచిన శ్రావణి, డాక్టర్ కావాలనే బలమైన ఆకాంక్షతో ముందుకు సాగింది. 2024-25 విద్యా సంవత్సరంలో తొలిసారి నీట్ పరీక్ష రాసినప్పటికీ ఆశించిన ఫలితం దక్కలేదు. అయినా అధైర్యపడకుండా, రెట్టింపు ఉత్సాహంతో సన్నద్ధమై 2026 నీట్ ప్రవేశ పరీక్షలో 381 మార్కులు సాధించి మెడికల్ సీటును సొంతం చేసుకుంది. కుటుంబంలో తొలిసారిగా ఒకరు డాక్టర్ విద్యకు ఎంపిక కావడంతో తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవు. పట్టుదలతో పేదరికాన్ని జయించి గ్రామానికి మంచి పేరు తెచ్చిన శ్రావణిని గ్రామ పెద్దలు, యువకులు, స్థానికులు ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# మహిషాసుర మర్దినిగా దర్శనమిచ్చిన జగన్మాత

## ఘనంగా సామూహిక కుంకుమార్చనలు

### అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

ఉప్పునుంతల, అక్టోబర్ 19 మనం న్యూస్ : మండలవ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రులలో భాగంగా తొమ్మిదో రోజైన సోమవారం మండలంలోని ఆలయాలు, పూజా మండపాలలో అమ్మవారు దుష్టశిక్షణ, శిష్టరక్షణ ప్రదాయిని అయిన శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు.

### కేదారేశ్వర ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు

మండల కేంద్రమైన ఉప్పునుంతలలోని ప్రసిద్ధ శ్రీ కేదారేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ అమ్మవారి నామస్మరణతో ఆలయ పరిసరాలు భక్తిపారవశ్యంతో మార్మోగాయి. మహిళలు తమ



సౌభాగ్యం, కుటుంబ క్షేమం కోరుతూ విశేష పూజలు జరిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేపట్టారు.

### పల్లె పల్లెనా బతుకమ్మ సంబరాల సందడి

నవరాత్రి వేడుకలతో పాటు మండలంలోని గ్రామాల్లో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. అమ్మవారి మండపాల వద్ద ప్రత్యేక పూజల అనంతరం మహిళలు రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో ఒక్కచోటకు చేరారు. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన ఈ ఉత్సవాలు సద్దుల బతుకమ్మ వరకు నిరంతరాయంగా అత్యంత ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు, యువతులు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ లయబద్ధంగా చప్పట్లు కొడుతూ జానపద పాటలు పాడారు. ఈ వేడుకలను తిలకించేందుకు గ్రామ ప్రజలు, యువకులు, పెద్దలు భారీగా తరలిరావడంతో ప్రతి గ్రామంలోనూ పండుగ వాతావరణం నెలకొంది.



# తల్లి కోసం తనయుడి రాజకీయ ప్రకటన!

**మహిళా రిజర్వేషన్ వస్తే..**
**జడ్చర్ల గడ్డపై జనంపల్లి శశికళ రెడ్డి పోటీ!**

**మిడ్జిల్ బతుకమ్మ వేదికగా**
**ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**

**పేదలకు పంచే గుణం మా**
**అమ్మమ్మ తరపు నుంచి వచ్చింది**

**ఆస్తులు నాకు ఇస్తే పేదలకే పంచుతా!**

**రాజకీయ వారసత్వం కంటే ప్రజాసేవే ముఖ్యం**

**జనం మధ్య ఉంటూ, జనంతో మమేకమై సేవ**
**చేస్తున్న మహిళా నేతగా శశికళ రెడ్డి!**



పాలమూరు, అక్టోబర్ 19 (మనం న్యూస్) : రాజకీయాల్లో పదవుల కోసం పోటీ పడేవారు చాలామంది ఉంటారు.. కానీ ప్రజల కోసం నిలబడాలనే ఆలోచనతో ముందుకు సాగేవారు కొందరే! అధికారం అంటే ఆస్తులు కూడబెట్టుకోవడం కాదు.. ప్రజల కష్టాల్లో తోడుగా నిలవడం, పేదల కన్నీళ్లు తుడవడం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని చాటిచెప్పే ప్రయత్నం చేశారు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి. ముఖ్యంగా తల్లి జనంపల్లి శశికళ రెడ్డి రాజకీయ భవిష్యత్తుపై ఆయన చేసిన బహిరంగ ప్రకటన ఇప్పుడు జడ్చర్ల నియోజకవర్గ రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు తెరలేపింది. ఆదివారం మిడ్జిల్‌లో నిర్వహించిన బతుకమ్మ సమావేశంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ.. జడ్చర్ల నియోజకవర్గానికి మహిళా రిజర్వేషన్ అమలైతే తన తల్లి జనంపల్లి శశికళ రెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుస్తారని వ్యాఖ్యానించినట్లు సమాచారం. ఈ వ్యాఖ్యలు కేవలం కుటుంబ రాజకీయాలకు సంబంధించిన అంశంగానే కాకుండా.. మహిళా నాయకత్వం, ప్రజా సేవ, రాజకీయాల్లో మహిళల పాత్రకు సంబంధించిన చర్చకు కూడా కేంద్రబిందువుగా మారాయి.

**తల్లి కోసం తనయుడి మాట..**
**రాజకీయ వర్గాల్లో ఆసక్తి!**

తల్లి అంటే కేవలం జన్మనిచ్చిన వ్యక్తి మాత్రమే కాదు.. జీవితానికి విలువలు నేర్పే తొలి గురువు. కుటుంబంలో పంచుకోవడం, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం, ఇతరుల కష్టాలను తమ కష్టాలుగా భావించడం వంటి గుణాలు మనిషి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయి. తనలోని పేదలకు సాయం చేసే గుణం అమ్మమ్మ తరపు నుంచి వచ్చిందని అనిరుధ్ రెడ్డి చెప్పడం ఈ సందర్భంలో ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. తనకు పేదలకు పంచే గుణం ఉందని, ఇతరుల నుంచి తీసుకునే స్వభావం లేదని ఆయన పేర్కొన్నారు. తన తండ్రి ఆస్తులను తనకు కాకుండా తన అన్నకు ఇచ్చారని, తనకు ఆస్తులు వస్తే పేదలకు పంచుతానని కూడా వ్యాఖ్యానించారు. ఈ మాటల్లో రాజకీయ సందేశంతో పాటు కుటుంబ విలువలు, సేవాభావం, పేదల పట్ల తనకున్న దృక్పథాన్ని ఎమ్మెల్యే వివరించే ప్రయత్నం కనిపించింది. అయితే ఈ వ్యాఖ్యల వెనుక ఉన్న రాజకీయ సందేశం ఏమిటి? మహిళా రిజర్వేషన్ అమలైతే జడ్చర్ల రాజకీయాల్లో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయి? అన్న ప్రశ్నలు ఇప్పుడు స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తున్నాయి.

**మహిళా రిజర్వేషన్ వస్తే.. శశికళ రెడ్డి**
**బరిలోకి?**

మహిళలకు రాజకీయాల్లో మరింత ప్రాతినిధ్యం లభించాలనే చర్చ కొనసాగుతున్న తరుణంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. జడ్చర్ల నియోజకవర్గం మహిళలకు రిజర్వ్ అయితే తన తల్లి జనంపల్లి శశికళ రెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని, గెలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఈ వ్యాఖ్యలతో జడ్చర్ల నియోజకవర్గంలో శశికళ రెడ్డి రాజకీయ పాత్రపై ఆసక్తి పెరిగింది. అయితే నియోజకవర్గ రిజర్వేషన్ ఖరారు కావడం, ఎన్నికల నోటిఫికేషన్, పార్టీ నిర్ణయం వంటి అంశాలే భవిష్యత్తు రాజకీయ పరిణామాలను నిర్ణయిస్తాయి. మహిళా రిజర్వేషన్ అమలైతే మహిళా నాయకత్వానికి అవకాశం కల్పించే దిశగా ఈ ప్రకటనను చూడవచ్చు. అదే సమయంలో ప్రజల మద్దతు, నాయకురాలి ప్రజాసంబంధాలు, స్థానిక సమస్యలపై అవగాహన, ప్రజలకు అందుబాటులో ఉండే స్వభావం వంటి అంశాలు ఎన్నికల రాజకీయాల్లో కీలకంగా నిలుస్తాయి.

**నెల్లూరు నుంచి జడ్చర్ల వరకు..**
**జనంతో మమేకమైన ప్రయాణం!**

జనంపల్లి శశికళ రెడ్డి నెల్లూరులో జన్మించి, రంగారెడ్డి కుటుంబంతో అనుబంధం ఏర్పరచుకుని, రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబంలో భాగమయ్యారని ఆమె గురించి తెలిసిన వర్గాలు చెబుతున్నాయి. చిన్నప్పటి నుంచి రాజకీయ వాతావరణాన్ని చూసిన కుటుంబ నేపథ్యం ఉన్నప్పటికీ.. ప్రజల మధ్య ఉండటం, వారి సమస్యలను తెలుసుకోవడం, సాధ్యమైనంతవరకు పరిష్కారానికి కృషి చేయడం వంటి లక్షణాలే నాయకత్వానికి అసలైన పునాదులని ఆమె భావిస్తున్నట్లు ఆమె అనుచరులు పేర్కొంటున్నారు. రాజకీయాల్లో కుటుంబ నేపథ్యం ఒక పరిచయాన్ని ఇవ్వవచ్చు.. కానీ ప్రజల మనసుల్లో స్థానం సంపాదించాలంటే ప్రజలతో కలిసి నడవాలి. వారి బాధలను వినాలి. కష్టకాలంలో అండగా నిలవాలి. ప్రజల అవసరాలను గుర్తించి, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రయత్నించాలి. ఈ దృక్పథంతోనే జనంపల్లి కుటుంబం ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతోందని శశికళ రెడ్డి తన మాటల్లో చెప్పినట్లు సమాచారం.

**తల్లి సెంటిమెంట్ వెనుక ప్రజాసేవ సందేశం!**

రాజకీయ వేదికపై తల్లి గురించి మాట్లాడటం భావోద్వేగానికి సంబంధించిన అంశమే కావచ్చు. కానీ ఆ భావోద్వేగాన్ని ప్రజాసేవతో ముడిపెట్టినప్పుడు దానికి మరో అర్థం ఏర్పడుతుంది. తనలోని సేవాభావానికి కుటుంబ విలువలే కారణమని అనిరుధ్ రెడ్డి చెప్పడం.. తల్లి రాజకీయ భవిష్యత్తుపై ఆయన చేసిన ప్రకటనకు భావోద్వేగ నేపథ్యాన్ని అందించింది. ఒకవైపు తల్లి పట్ల గౌరవం.. మరోవైపు పేదల పట్ల బాధ్యత.. ఇంకోవైపు మహిళలకు రాజకీయాల్లో అవకాశం కల్పించాలనే సందేశం.. ఈ మూడు అంశాలు మిడ్జిల్ బతుకమ్మ వేదికపై జరిగిన వ్యాఖ్యలకు ప్రత్యేకతను తీసుకొచ్చాయి. అయితే రాజకీయాల్లో తల్లి, తనయుడి అనుబంధం ఎంత భావోద్వేగభరితమైనదైనా.. ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణయం ప్రజలదే. ప్రజల విశ్వాసం, ప్రజల మద్దతు, ప్రజల తీర్పే నాయకత్వానికి అసలైన బలం.

**జనం కోసం జనంపల్లి కుటుంబం.. మాటలకే**
**పరిమితమవుతుందా, మరింత విస్తరిస్తుందా?**

జనంపల్లి కుటుంబం ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతోందన్న సందేశాన్ని శశికళ రెడ్డి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ప్రజలతో మమేకమవడం, వారి సమస్యలను తెలుసుకోవడం, అవసరమైన సమయంలో అండగా నిలవడం వంటి అంశాలు నాయకత్వానికి కీలకమైన లక్షణాలు. ఇప్పుడు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో శశికళ రెడ్డి రాజకీయ పాత్రపై చర్చ మొదలైంది. మహిళా రిజర్వేషన్ అమలైతే జడ్చర్ల రాజకీయాల్లో మహిళా నాయకత్వానికి కొత్త అవకాశం ఏర్పడుతుందా? శశికళ రెడ్డి ప్రజల మధ్య తన సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తారా? భవిష్యత్తులో ఆమె రాజకీయంగా ఎలాంటి అడుగులు వేస్తారు? అన్న ప్రశ్నలకు కాలమే సమాధానం చెప్పాల్సి ఉంది. మొత్తానికి.. మిడ్జిల్ బతుకమ్మ వేదికపై తల్లి గురించి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు జడ్చర్ల రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారితీశాయి. మహిళా రిజర్వేషన్ అమలైతే జనంపల్లి శశికళ రెడ్డి ఎన్నికల బరిలోకి దిగే అవకాశం ఉందన్న సంకేతం ఈ వ్యాఖ్యల్లో కనిపిస్తోంది. అయితే పోటీ, గెలుపు వంటి అంశాలు భవిష్యత్తులో ఏర్పడే రాజకీయ పరిస్థితులు, పార్టీ నిర్ణయం, ప్రజల మద్దతుపైనే ఆధారపడి ఉంటాయి. తల్లి పట్ల తనయుడి గౌరవం.. పేదల పట్ల సేవాభావం.. మహిళా నాయకత్వంపై చర్చ.. ఈ మూడు అంశాలతో మిడ్జిల్ వేదిక జడ్చర్ల రాజకీయాల్లో కొత్త ఆసక్తిని రేకెత్తించింది.

---

**జడ్పీ సిబ్బందిపై ఏఐటీయూసీ ఆగ్రహం**

# స్వీపర్ల జీతాలు పెండింగ్



వనపర్తి అక్టోబర్ 20 (మనం ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, దసరా పండుగకు కూడా జీతాలివ్వకుండా వేధిస్తున్న జడ్పీ ఉద్యోగిని సస్పెండ్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.మోష, సహాయ కార్యదర్శి కె.శ్రీరామ్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్ట్ టైం స్వీపర్లకు నెలకు రూ.5,200 మాత్రమే ఇస్తున్నారని, అది కూడా 3, 4 నెలలకు ఒకసారి ఇవ్వడంతో ఇళ్లు గడవడం కష్టంగా మారిందన్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేసినా అన్ని జిల్లాల్లో జీతాలు ఇచ్చారని, వనపర్తి జిల్లాలో మాత్రం పెండింగ్ పెట్టారని ఆరోపించారు. జడ్పీ కంప్యూటర్ ఆపరేటర్ రాఘవను పలుమార్లు కలిసినా కుంటిసాకులు చెబుతూ ఎస్టీవోకు లెటర్ పంపడం లేదని, డబ్బులు ఇచ్చి ఉండొచ్చంటూ మాట్లాడుతున్నారని, దీన్ని బట్టి ఏదో ఆశించే జీతాలు ఆపుతున్నారని ఆరోపించారు. జిల్లాకు సీఈఓ లేకపోవడంతో కలెక్టర్ జోక్యం చేసుకుని వెంటనే జీతాలు ఇప్పించాలని, ఆపరేటర్ పై చర్యలు తీసుకోవాలని, లేదంటే దసరా తర్వాత ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, భాస్కర్, కయుం, అభిమన్యు, గోపాల్ గౌడ్, చంద్రమ్మ, శాంతన్న తదితరులు పాల్గొన్నారు.



## సవాయిగూడెంలో పంచాయతీ ట్రాక్టర్ దుర్వినియోగం

### సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

వనపర్తి అక్టోబర్ 20 (మనం ప్రతినిధి) : గ్రామ పంచాయతీకి చెందిన ట్రాక్టర్‌ను, పారిశుధ్య కార్మికులను వ్యక్తిగత అవసరాలకు వినియోగిస్తున్నారంటూ సవాయిగూడెం గ్రామంలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కిచ్చారెడ్డి అనే వ్యక్తి పంచాయతీ ట్రాక్టర్‌ను తన సొంత పనులకు ఉపయోగించుకుంటున్నారని, దీనికి సర్పంచ్ సహకరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాల్సిన పంచాయతీ వనరులను వ్యక్తిగత పనులకు వాడటం వల్ల నిధులు దుర్వినియోగం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాక్టర్ వినియోగం, డీజిల్ ఖర్చులు, పారిశుధ్య కార్మికుల విధులపై సమగ్ర విచారణ చేపట్టి, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## జడ్చర్లలో నేడు రావణ దహనం ఆకాశంలో డ్రోన్ షో!

### బీఆర్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో అంగరంగ వైభవంగా వేడుకలు

### కులమతాలకు అతీతంగా.. రాజకీయాలకు దూరంగా..

### కుటుంబ సమేతంగా తరలిరండి!

### ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి

### ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

పాలమూరు, అక్టోబర్ 19 (మనం న్యూస్) : దసరా పండుగ వేళ జడ్చర్లలో పండుగ సందడి అంబరాన్నంటనుంది! చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించే రావణ దహనం కార్యక్రమంతో పాటు, ఆకాశంలో కనువిందు చేయనున్న డ్రోన్ షోకు జడ్చర్ల పట్టణం వేదిక కానుంది. పట్టణ ప్రజలకు పండుగ ఉత్సాహాన్ని మరింత రెట్టింపు చేసేలా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బీఆర్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో ఈ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.



**రావణ దహనం.. డ్రోన్ షో ప్రత్యేక ఆకర్షణ!**

దసరా పండుగను పురస్కరించుకుని నిర్వహించనున్న ఈ వేడుకల్లో రావణ దహనం ప్రధాన ఆకర్షణగా నిలవనుండగా, డ్రోన్ షో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోనుంది. సంప్రదాయానికి ఆధునిక సాంకేతికతను జోడిస్తూ నిర్వహించనున్న ఈ కార్యక్రమం జడ్చర్ల ప్రజలకు పండుగ సంబరాలను అందించనుంది. చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ వేడుకలను ఆస్వాదించేలా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నిర్వాహకులు సిద్ధమవుతున్నారు.

**కులమతాలకు అతీతంగా.. రాజకీయాలకు దూరంగా!**

పండుగలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించాలని, సామాజిక సామరస్యానికి ప్రతీకగా నిలవాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆకాంక్షించారు. కులమతాలు, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ వేడుకల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. దసరా పండుగ అందరిదని, ప్రజలంతా కలిసికట్టుగా పండుగ సంబరాలను జరుపుకోవాలని కోరారు.

**కుటుంబ సమేతంగా తరలిరండి.. వేడుకలను విజయవంతం చేయండి!**

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరూ కుటుంబ సమేతంగా బీఆర్ఆర్ డిగ్రీ కళాశాల మైదానానికి తరలివచ్చి రావణ దహనం, డ్రోన్ షో కార్యక్రమాలను తిలకించాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఇలాంటి వేడుకలు మరింత విజయవంతమవుతాయని పేర్కొన్నారు. దసరా అంటే కేవలం పండుగ మాత్రమే కాదు.. చెడుపై మంచి విజయానికి, ఐక్యతకు, సామరస్యానికి ప్రతీక. ఈ స్ఫూర్తితో జడ్చర్ల ప్రజలంతా ఒక్కటై వేడుకల్లో పాల్గొని పండుగ సంబరాలను పంచుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. జడ్చర్ల పట్టణంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమాలు ప్రజలకు ఆహ్లాదకరమైన అనుభూతిని అందించనున్నాయి.

## వెల్టూరులో ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సర్పంచ్ దంపతులు



ఉప్పునుంతల, అక్టోబర్ 19 (మనం న్యూస్) : మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం గ్రామ దేవత సమక్షంలో అర్చకులు ప్రత్యేక పూజలు, హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో స్థానిక గ్రామ సర్పంచ్ చింతోజు వెంకటేష్ తన సతీమణితో కలిసి పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామం పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు సదా ఉండాలని ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు ప్రార్థించారు. పూజా కార్యక్రమాల అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలు, ఆధ్యాత్మిక సంకీర్తనలతో మార్మోగింది.

## వేరుశనగ విత్తనాల గోల్‌మాల్

### బొడ్డెమ్మలు కొట్టుకుంటూ మహిళల వినూత్న నిరసన



అక్టోబర్ 20 (మనం ప్రతినిధి) : తమకు రావాల్సిన వేరుశనగ విత్తనాలను తమకు తెలియకుండానే కాంగ్రెస్ కార్యకర్తలకు పంపిణీ చేశారని ఆరోపిస్తూ వనపర్తి మండలం అంకూర్ గ్రామంలో మహిళా సంఘాల సభ్యులు వినూత్నంగా బొడ్డెమ్మలు కొట్టుకుంటూ రోడ్డుపై ధర్నా చేశారు. వనపర్తి –గణపురం ప్రధాన రహదారిపై మహిళలు పెద్ద ఎత్తున గుమిగూడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘం అధ్యక్షురాలు మాట్లాడుతూ పింది, విత్తనాలు ఇస్తామని చెప్పి ఒక్కొక్కరి వద్ద రూ.500 వసూలు చేశారని, మళ్లీ పాస్ బుక్, ఆధార్ జిరాక్స్ ల పేరుతో రూ.200 తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు తమకు తెలియకుండానే కొందరికి వేరుశనగ విత్తనాలు పంపిణీ చేశారని, అధికారులను అడిగితే తమకు తెలియదంటున్నారని ఆరోపించారు. గ్రామంలో పెద్దమనుషులు, సర్పంచ్, మహిళా సంఘం అధ్యక్షురాలు కనిపించడం లేదా? మమ్మల్ని మోసం చేసి మీ కార్యకర్తలకు ఎలా పంపిణీ చేస్తారంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ ఆందోళనకు బీఆర్ఎస్ నాయకులు కె.మాణిక్యం, రవిప్రకాష్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, మాధవ్ రెడ్డి, చిట్యాల రాము తదితరులు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు.



## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

### అధికారులకు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ ఆదేశాలు

మహబూబ్‌నగర్, అక్టోబర్ 19, మనం ప్రతినిధి : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేయకుండా, ప్రతి దరఖాస్తుపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సోమవారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ హరిప్రియ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను ఆమె సావధానంగా విని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రజావాణికి వచ్చిన ప్రతి దరఖాస్తును అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించాలని, సమస్య స్వరూపాన్ని అర్థం చేసుకుని అవసరమైన సందర్భాల్లో క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రభుత్వ కార్యాలయాలను ఆశ్రయిస్తున్న నేపథ్యంలో, వారి ఫిర్యాదులపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్, పంచాయతీరాజ్, మహిళా, శిశు సంక్షేమం, పౌరసరఫరాలు, భూ సర్వే మరియు రికార్డులు, గృహ నిర్మాణం, గిరిజన అభివృద్ధి, విద్యుత్, విద్య, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 67 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నర్సింహులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అణచివేతపై తిరుగుబాటు.. అన్యాయంపై సమరశంఖం!

**పీడిత ప్రజల పక్షాన నిలిచిన పోరాట యోధుడు పండుగ సాయన్న!**

**చరిత్రను మళ్లీ సజీవం చేయనున్న రంగస్థలం**

**అక్టోబర్ 22న రవీంద్ర భారతిలో 'విప్లవ వీరుడు పండుగ సాయన్న' నాటకం**

**కథానాయకుడిగా ధృవ బాదిమి**

**సమాధి వద్ద పోస్టర్ ఆవిష్కరణతో పోరాట గాథకు శ్రీకారం**



పాలమూరు, అక్టోబర్ 19 (మనం న్యూస్) : అన్యాయాన్ని ప్రశ్నించిన గొంతు అది.. అణచివేతను ఎదిరించిన ఆవేశం అది.. అధికార బలానికి, సామాజిక ఆధిపత్యానికి తలవంచకుండా ఆత్మగౌరవం కోసం సాగిన పోరాటం అది! పీడిత ప్రజల పక్షాన నిలిచి, ప్రజల హక్కుల కోసం పోరాడిన విప్లవ వీరుడు పండుగ సాయన్న చరిత్ర మరోసారి రంగస్థలంపై గర్జించబోతోంది. కాలగర్భంలో కలిసిపోకూడని పోరాట గాథను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో రూపొందిన 'విప్లవ వీరుడు పండుగ సాయన్న' నాటకం అక్టోబర్ 22న హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ప్రదర్శనకు సిద్ధమైంది. చరిత్ర అంటే కేవలం రాజులు, రాజ్యాలు, అధికార పీఠాల కథలు మాత్రమే కాదు. అన్యాయానికి ఎదురొడ్డి నిలిచిన సామాన్యుల సాహసగాథలు కూడా చరిత్రలో అంతర్భాగమే! సమాజంలో అణచివేతకు గురైన ప్రజల ఆవేదనకు గొంతుకగా నిలిచిన పోరాట యోధుల చరిత్రను గుర్తుచేసుకోవడం అంటే గతాన్ని స్మరించుకోవడమే కాదు.. వర్తమానానికి ప్రశ్నలు సంధించడం, భవిష్యత్తుకు పోరాట స్ఫూర్తిని అందించడం కూడా! అలాంటి చారిత్రక నేపథ్యాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ప్రయత్నమే 'విప్లవ వీరుడు పండుగ సాయన్న' నాటకం. సాయన్న పాత్రలో కథానాయకుడు ధృవ బాదిమి నటించనుండటంతో ఈ ప్రదర్శనపై ఆసక్తి నెలకొంది. చరిత్రలో నిలిచిన పోరాట యోధుడి జీవితాన్ని, ఆయనతో ముడిపడిన సామాజిక పరిస్థితులను, ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తిని రంగస్థలంపై ఆవిష్కరించడం ఈ నాటకానికి ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.

**అణచివేతకు తలవంచని ధిక్కారం.. సాయన్న పోరాటమే స్ఫూర్తి!**

అన్యాయం ఎక్కడున్నా ప్రశ్నించాలి.. అణచివేత ఎదురైతే ఎదిరించాలి.. బలహీనుల గొంతుకను బలంగా వినిపించాలి.. అనే పోరాట స్ఫూర్తికి పండుగ సాయన్న జీవిత గాథను ప్రతీకగా చూపించాలనే ఉద్దేశంతో నాటక బృందం ముందుకు సాగుతోంది. సమాజంలో అసమానతలు రాజ్యమేలినప్పుడు, బలవంతుల ముందు బలహీనులు నిస్సహాయులుగా మిగిలినప్పుడు, తమ హక్కుల కోసం నిలబడే ధైర్యమే ప్రజా పోరాటాలకు పునాది అవుతుంది. అలాంటి పోరాటాల వెనుక ఉన్న ఆవేదనను, ఆత్మగౌరవాన్ని, తిరుగుబాటు తత్వాన్ని ప్రజలకు చేరువ చేయడంలో కళారూపాలకు ప్రత్యేక స్థానం ఉంది. పండుగ సాయన్న చరిత్రను నాటకంగా మలచడం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం కూడా ఇదే. ఒక వీరుడి జీవితాన్ని వేదికపై చూపించి చప్పట్లు కొట్టించడమే లక్ష్యం కాదు.. ఆయన పోరాటం వెనుక ఉన్న సామాజిక నేపథ్యాన్ని ప్రేక్షకులు అర్థం చేసుకునేలా చేయడం, ప్రజల చరిత్రపై ఆసక్తి పెంచడం, అణచివేతకు వ్యతిరేకంగా నిలిచే ఆత్మస్థైర్యాన్ని గుర్తుచేయడం అసలైన లక్ష్యం.

పోరాటం చేసిన వారి పేర్లు చరిత్ర పుటల్లో నిలవాలి.. వారి త్యాగాలు, తెగువ, ఆత్మగౌరవం భావితరాలకు అందాలి. చరిత్రను మరచిపోతే పోరాటాల విలువ మరుగునపడుతుంది. అదే చరిత్రను రంగస్థలంపైకి తీసుకొస్తే అది ప్రజల గుండెల్లోకి చేరుతుంది.

**ధృవ బాదిమికి కీలక బాధ్యత.. సాయన్న పాత్రకు జీవం పోస్తారా?**

చారిత్రక వ్యక్తుల పాత్రలను పోషించడం ఏ నటుడికైనా సవాలుతో కూడిన బాధ్యతే! అందులోనూ ప్రజా పోరాట యోధుడి పాత్ర అంటే కేవలం దుస్తులు ధరించి, సంభాషణలు చెప్పడం మాత్రమే సరిపోదు. ఆ పాత్రలోని ఆవేశం, ఆవేదన, ధైర్యం, ప్రజల పట్ల నిబద్ధతను ప్రేక్షకులకు అనుభూతి కలిగించేలా ఆవిష్కరించాల్సి ఉంటుంది. 'విప్లవ వీరుడు పండుగ సాయన్న' నాటకంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న ధృవ బాదిమికి ఇదే అసలైన సవాలు కానుంది. సాయన్న పాత్రలోని పోరాట తత్వాన్ని, అణచివేతను ఎదిరించే తెగువను, ప్రజల పక్షాన నిలిచే ధైర్యాన్ని తన నటన ద్వారా ప్రేక్షకులకు ఎంత బలంగా చేరవేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. రంగస్థలంపై ఒక నటుడు పలికే సంభాషణ కేవలం మాటగా మిగిలిపోకూడదు. అది ప్రేక్షకుడి మనసును తాకాలి. ఒక పోరాట దృశ్యం కేవలం అభినయంగా కనిపించకూడదు. దాని వెనుక ఉన్న చారిత్రక వేదనను ప్రేక్షకుడు అనుభూతి చెందాలి. ఒక వీరుడి జీవితం కేవలం గతానికి సంబంధించిన కథగా మిగిలిపోకుండా, నేటి సమాజాన్ని ఆలోచింపజేయాలి. ఈ కోణంలో ధృవ బాదిమి నటనకు ప్రాధాన్యం ఏర్పడుతోంది. పండుగ సాయన్న పాత్రను ఎంత సహజంగా, ఎంత ప్రభావవంతంగా ఆవిష్కరిస్తారో అక్టోబర్ 22న రవీంద్ర భారతి వేదికపై తేలనుంది.

**పుస్తకాలకే పరిమితమైతే చరిత్రకు న్యాయం చేసినట్టేనా?**

చరిత్రలోని పోరాట యోధుల గురించి పుస్తకాల్లో రాయడం ఎంత ముఖ్యమో.. ఆ చరిత్రను ప్రజలకు చేరువ చేయడం కూడా అంతే ముఖ్యం. ముఖ్యంగా సామాజికంగా వెనుకబడిన వర్గాలు, అణచివేతకు గురైన ప్రజలు, తమ హక్కుల కోసం పోరాడిన నాయకుల చరిత్రను కొత్త తరాలకు పరిచయం చేయడం సాంస్కృతిక రంగం ముందున్న కీలక బాధ్యత. పాఠ్యపుస్తకాల్లో స్థానం దక్కని ఎన్నో ప్రజా పోరాట గాథలు కాలక్రమంలో మరుగునపడే ప్రమాదం ఉంది. అధికారిక చరిత్రలో తగిన గుర్తింపు పొందని పోరాట యోధుల జీవితాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. అలాంటి సందర్భాల్లో నాటకాలు, జానపద కళలు, పాటలు, సాహిత్యం ప్రజా చరిత్రకు వేదికలుగా నిలుస్తాయి. రంగస్థలంపై ఒక చారిత్రక పాత్ర కళ్లముందు కదలాడినప్పుడు ప్రేక్షకులు కేవలం కథను చూడరు. ఆ కాలపు పరిస్థితులను ఊహిస్తారు. పాత్ర ఎదుర్కొన్న సంఘర్షణను అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తారు. అన్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం, ప్రజల హక్కులు వంటి అంశాలపై ఆలోచిస్తారు. అందుకే పండుగ సాయన్న జీవిత గాథను నాటక రూపంలో ప్రజల ముందుకు తీసుకురావడం ఒక సాంస్కృతిక కార్యక్రమానికే పరిమితం కాదు. ప్రజా చరిత్రను ప్రజల మధ్యకు తీసుకెళ్లే ప్రయత్నంగా దీనికి ప్రాధాన్యం ఏర్పడుతోంది.

**సమాధి వద్ద పోస్టర్ ఆవిష్కరణ.. చరిత్రకు నివాళి!**

పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకుని ఆయన సమాధి వద్ద నాటక పోస్టర్‌ను ఆవిష్కరించడం ఈ కార్యక్రమంలో ప్రత్యేకతను సంతరించుకుంది. నాటక ప్రదర్శనకు ప్రచారం కల్పించడంతో పాటు, పోరాట యోధుడి చరిత్రను స్మరించుకుంటూ రంగస్థల ప్రదర్శనకు శ్రీకారం చుట్టడం ఈ కార్యక్రమం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశంగా నిలిచింది. ఒక పోరాట యోధుడి సమాధి వద్ద పోస్టర్ ఆవిష్కరించడం అంటే గతాన్ని గుర్తుచేసుకోవడమే కాదు.. ఆ చరిత్రను వర్తమాన తరానికి అందించాలనే సంకల్పాన్ని ప్రకటించడం కూడా! ప్రజల కోసం పోరాడిన వ్యక్తుల చరిత్రను మరుగునపడనివ్వకుండా కళారూపాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ప్రయత్నానికి ఇది నాంది పలికింది. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, రెడ్‌క్రాస్ మహబూబ్‌నగర్ చైర్మన్ కె.ఎస్. రవికుమార్, నాటక కథానాయకుడు ధృవ బాదిమి, ముదిరాజ్ సంఘం నాయకులు ప్రభాకర్, విజయ్ కుమార్‌తో పాటు నటులు దత్తు కుమార్, శశిధర్, జయప్రకాష్, నరేష్ పాల్గొన్నారు. పండుగ సాయన్న చరిత్రను నాటకం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ ప్రయత్నం చేపట్టినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. పోరాట గాథలను కళారూపాల ద్వారా భావితరాలకు పరిచయం చేయడం సామాజిక చైతన్యానికి దోహదపడుతుందనే అభిప్రాయం ఈ సందర్భంగా వ్యక్తమైంది.

**రవీంద్ర భారతి వేదికగా పోరాట గాథ.. అక్టోబర్ 22న ప్రదర్శన!**

తెలంగాణ సాంస్కృతిక రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికపై అక్టోబర్ 22న 'విప్లవ వీరుడు పండుగ సాయన్న' నాటకం ప్రదర్శించనున్నారు. చారిత్రక పోరాట గాథను రంగస్థలంపై ఆవిష్కరించేందుకు నాటక బృందం సన్నద్ధమైంది.

ఈ ప్రదర్శన ద్వారా పండుగ సాయన్న జీవిత గాథను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్వాహకులు భావిస్తున్నారు. చరిత్ర, సామాజిక న్యాయం, ప్రజా పోరాటాలపై ఆసక్తి ఉన్నవారికి ఈ నాటకం ఒక ప్రత్యేక అనుభూతిని అందించే అవకాశం ఉంది. ప్రేక్షకులను ఆకట్టుకునే సంభాషణలు, పాత్రల అభినయం, రంగస్థల ప్రదర్శనతో పాటు కథలోని చారిత్రక, సామాజిక అంశాలు నాటక ప్రభావాన్ని నిర్ణయించనున్నాయి. ముఖ్యంగా యువతలో ప్రజా పోరాటాల చరిత్రపై ఆసక్తి పెంచగలిగితే ఈ ప్రయత్నం మరింత అర్థవంతంగా మారుతుంది. వినోదం కోసం నాటకం చూడటం ఒక కోణమైతే.. చరిత్రను తెలుసుకోవడం, సమాజాన్ని అర్థం చేసుకోవడం, అన్యాయాన్ని ప్రశ్నించే స్ఫూర్తిని పొందడం మరో కోణం. ఈ రెండింటినీ కలిపే ప్రయత్నంగా పండుగ సాయన్న నాటక ప్రదర్శన నిలవాలని సాంస్కృతికాభిమానులు ఆశిస్తున్నారు.

**పోరాటాల చరిత్రకు గుర్తింపు ఎప్పుడు?**

సమాజం ముందుకు సాగాలంటే గతంలో జరిగిన పోరాటాలను గుర్తించాలి. ప్రజల హక్కుల కోసం నిలిచినవారి చరిత్రను వెలుగులోకి తీసుకురావాలి. సామాజిక అసమానతలను ప్రశ్నించిన వారి అనుభవాలను కొత్త తరాలకు అందించాలి. అప్పుడే చరిత్ర కేవలం గతానికి సంబంధించిన పాఠంగా కాకుండా, వర్తమానానికి మార్గదర్శకంగా నిలుస్తుంది. పండుగ సాయన్న వంటి పోరాట యోధుల జీవితాలను రంగస్థలంపైకి తీసుకురావడం ద్వారా కళాకారులు చరిత్రను ప్రజలకు చేరువ చేసే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఇలాంటి ప్రయత్నాలు ఒక్క ప్రదర్శనతోనే ఆగిపోకుండా, పాఠశాలలు, కళాశాలలు, గ్రామీణ ప్రాంతాలు, సాంస్కృతిక వేదికల వరకు విస్తరించాల్సిన అవసరం ఉంది. ప్రజా పోరాటాల చరిత్రపై పరిశోధన, ప్రచురణలు, చర్చలు కూడా పెరగాలి. చరిత్రలోని వీరుల గురించి మాట్లాడటం మాత్రమే కాదు.. వారి పోరాటాల వెనుక ఉన్న పరిస్థితులను అర్థం చేసుకోవడం కూడా ముఖ్యం. అప్పుడే వారి జీవితాలకు నిజమైన గుర్తింపు లభిస్తుంది.

అణచివేతపై ప్రశ్న.. ఆత్మగౌరవానికి పిలుపు!

అన్యాయాన్ని ఎదిరించే ధైర్యం.. పీడితుల పక్షాన నిలిచే నిబద్ధత.. ఆత్మగౌరవం కోసం పోరాడే తెగువ.. ఇవే పండుగ సాయన్న పోరాట గాథకు కేంద్రబిందువుగా నిలుస్తున్నాయి. ఆ విలువలను రంగస్థలంపై ఆవిష్కరించేందుకు సిద్ధమైన నాటక బృందానికి ధృవ బాదిమి ప్రధాన పాత్రలో కీలక బాధ్యత వహించనున్నారు. అక్టోబర్ 22న రవీంద్ర భారతిలో జరగనున్న ఈ ప్రదర్శనపై ఇప్పుడు ఆసక్తి నెలకొంది. సాయన్న పాత్ర ప్రేక్షకుల హృదయాలను ఎంతగా తాకుతుంది? ఆయన పోరాట గాథ నేటి తరాన్ని ఎంతగా ఆలోచింపజేస్తుంది? చరిత్రను తెలుసుకోవాలనే ఆసక్తిని ఎంతవరకు పెంచుతుంది? అన్నది ప్రదర్శన అనంతరం స్పష్టమవుతుంది. పోరాట యోధుల చరిత్ర మరుగునపడకూడదు.. ప్రజల ఆత్మగౌరవ గాథలు కనుమరుగుకాకూడదు.. అన్యాయాన్ని ఎదిరించిన వారి స్ఫూర్తి తరతరాలకు అందాలి! ఈ సందేశంతో 'విప్లవ వీరుడు పండుగ సాయన్న' నాటకం రవీంద్ర భారతి వేదికపైకి రానుంది. ఒకవైపు చరిత్రకు నివాళి.. మరోవైపు ప్రజా పోరాటాలకు గుర్తింపు.. ఇంకోవైపు భావితరాలకు సామాజిక చైతన్య సందేశం.. ఈ మూడు అంశాల సమ్మేళనంగా అక్టోబర్ 22న జరగనున్న ఈ రంగస్థల ప్రదర్శన ప్రాధాన్యం సంతరించుకుంది.

# కప్పు' చే ' జారిన.. కాంతి తగ్గని మెరుపు సూర్యులు

## పోరాడి ఓడినా..పోరాట వీరులు



ఊరుకొండ అక్టోబర్ 19 (మనం న్యూస్) : ఊరుకొండ మండలంలోని ఊరుకొండ పేట గ్రామపంచాయతీ వాలీబాల్ యువజన ఆటగాళ్లు సోమవారం కల్వకుర్తి డివిజన్ స్థాయి తాండ్ర గ్రామంలో కయితి విజయ్ కుమార్ రెడ్డి స్మారక టోర్నమెంట్లో హోరా,హోరిలో జరిగిన పోటీలో వాలీబాల్ ద్వితీయ స్థానం స్థానిక సర్పంచ్ కాయితీ ఆశాదీప్ రెడ్డి చేతుల మీదుగా ద్వితీయ బహుమతి సంపాదించుకోవడం మండలానికి గర్వకారణం. రణరంగంలో రన్నరప్‌గా నిలిచిన సింగాల నిలకడ ఆట ఏదైనా గెలుపోటములు సహజం. కానీ, ఈరోజు జరిగిన వాలీబాల్ తుది పోరులో మైదానం సాక్షిగా మన ఆటగాళ్లు చూపిన పట్టుదల,గెలిచిన జట్టు సంబరాల కంటే మిన్నగా నిలిచింది.విజేతకు దక్కింది కేవలం కప్పు మాత్రమే,కానీ రన్నరప్‌గా నిలిచిన మన జట్టు గెలుచుకుంది ప్రేక్షకుల గుండె చప్పుళ్లను,నెట్ల నడుమ,స్మాషుల జడివాన,మ్యాచ్ మొదలైన క్షణం నుండి ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. బంతి గాల్లో లేచిన ప్రతిసారీ ప్రేక్షకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. అటువైపు నుంచి దూసుకొచ్చే వాయువేగపు స్మాషులను, మన డిఫెండర్లు గోడలై అడ్డుకుంటే, గాల్లోకి లేచి మన స్పైకర్లు కొట్టిన దెబ్బలకు అవతలి కోర్టు అదిరిపోయింది. బంతిని నేలకు తాకనీయకుండా శూలాల వంటి చేతులతో 'లిఫ్ట్' చేస్తుంటే, మైదానం ఈలలు, కేకలతో మారుమోగింది. చెమటల జోరు,పట్టు వదలకుండా కొట్టారులు స్మాషులు.నెట్టు దాటకుండా అడ్డుకున్నారు బ్లాకర్లు.ఆటలో చూపించారు అంతులేని జోరు.చివరి నిమిషం దాకా సాగింది హోరాహోరీ పోరు.రాకెట్ వేగంతో దూసుకొచ్చిన బంతులను కూడా 'లిబెరో'లు అద్భుతంగా అందుకుంటూ ఉంటే,ప్రత్యర్థి జట్టుకు చెమటలు పట్టాయి. పాయింటు, పాయింటుకూ ఉత్కంఠ పెరిగింది. అదృష్టం కాస్త అటువైపు మొగ్గడంతో లక్ష్మీదేవి విజేతలను వరించింది కానీ,వీరత్వంలో మనోళ్లు ఏమాత్రం తగ్గలేదు.కన్నీరు కాదు.ఇది మరో విజయానికి నాంది.చివరి సెట్‌లో త్రుటిలో విజయం చేజారినా,మన ఆటగాళ్ల కళ్లలో ఓటమి తాలూకు నైరాశ్యం లేదు.మరింత బలంగా తిరిగి వస్తామనే కసి రగిలింది.గెలుపు పిలుపు అందుకోలేకపోయినా, ఈ రన్నరప్ స్థానం రేపటి సువర్ణ అధ్యాయానికి పునాది రాయి.సింహం రెండు అడుగులు వెనక్కి వేసింది వేటాడటానికే కానీ,భయపడి కాదు.ప్రతిభకు ప్రతీకగా నిలిచి,రన్నరప్‌గా శభాష్ అనిపించుకున్న మన వాలీబాల్ యోధులకు మండల వ్యాప్తంగా ప్రశంసల జల్లు కురిసింది.పలువురు రాజకీయ నాయకులు అభినందించారు. హృదయపూర్వక అభినందనలు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు షబ్బీర్,వాలీబాల్ సలహాదారులు అమీర్,ఇబ్రహీం. పాల్గొన్నారు.

# ధర్మ రక్షణ..విజయ సాధన

**దసరా..వైభవం**

**భారత్ మాతా కీ జై..**
**మన సనాతన ధర్మ సంస్కృతికి జై**

**భాజాపా రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి**



ఊరుకొండ అక్టోబర్ 19 (మనం న్యూస్) : స్థానిక మండల పరిధి వ్యాప్తంగా విజయ దశమి విజయవంతంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ సోమవారం "మనం పేపర్ తో" భాజపా రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి ప్రత్యేక కథనం.ఆశ్వయుజ మాసాన అడుగెట్టింది.అమృత వర్షమై కురిసింది.దసరా పండుగ వచ్చింది. మహోజ్వలమైన మన హైందవ సంస్కృతికి, సనాతన ధర్మ వైభవానికి నిలువుటద్దం ఈ విజయదశమి.చెడుపై మంచి సాధించిన విజయానికి,అధర్మంపై ధర్మం సాధించిన జయకేతనానికి ఇది ప్రతీక.ఈ పండుగ కేవలం ఒక రోజు వేడుక కాదు,ప్రతి భారతీయుడి గుండెల్లో ధర్మ నిరతిని,శౌర్య స్ఫూర్తిని రగిల్చే పవిత్ర సమయ.మన పల్లెల్లో దసరా వస్తే ఆ శోభే వేరు.పట్నం మురిసే..పల్లె పరవశించే.దుష్ట శిక్షణ జరిగింది..శిష్ట రక్షణ నిలిచింది.పాలపిట్ట దర్శనమైతే భాగ్యాల వర్షమాయే.జమ్మి చెట్టు పూజలతో జయములే మనదాయే. తెలంగాణ గడ్డపై బతుకమ్మ తీరొక్క పూలతో గౌరమ్మను కొలిచే వైభవం ,ఆంధ్రావనిలో కనకదుర్గమ్మ కరుణా కటాక్షాల కోలాహలం. అంతా ఆ జగన్మాత లీలావిలాసం. అమ్మవారి నవరాత్రి అలంకారాలు చూసి తరించడమే మన జన్మధన్యం.

**సనాతన ధర్మం...మన నైతిక బలం**

భాజపా కార్యకర్తలుగా,ధర్మ రక్షకులుగా మనం ఈ పండుగ వేళ ఒక నిశ్చయానికి రావాలి.మహిషాసురుణ్ణి మర్దించిన చండీ స్వరూపం అమ్మవారు.రావణాసురుణ్ణి సం హరిం ఓచిన రఘురాముడి బాణం మన మార్గం.సమాజంలో పేరుకుపోతున్న అధర్మాన్ని ఎదిరించడమే మనం అమ్మవారికి ఇచ్చే అసలైన నైవేద్యం.స్వదేశీ సత్సంప్రదాయాలను కాపాడుకుంటూ,మన సంస్కృతీ వారసత్వాన్ని రాబోయే తరాలకు అందించడమే మన కర్తవ్యం.తుపాకీ గుండుకైనా గురి తప్పుతుందేమో కానీ,ఆ దుర్గామాతను నమ్మిన భక్తుడికి ఎన్నడూ అపజయం ఎదురవ్వదు.శరన్నవరాత్రుల దీక్షతో, విజయదశమి ఆకాంక్షతో మనమం తా ఒక్కటవుదాం.కులమత భేదాలు వీడి, దేశ భక్తిని గుండెల్లో నింపి,పరమ వైభవ భారతావని నిర్మాణంలో భాగస్వాముల వుదాం.ఈ దసరా పండుగ మీ అందరి ఇళ్లలో సుఖసంతోషాలను, అష్టైశ్వర్యాలను నింపాలని,ఆ జగన్మాత ఆశీస్సులు మన దేశంపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అందరికీ విజయదశమి పండుగ హార్దిక శుభాకాంక్షలు. భారత్ మాతా కీ జై వందేమాతరం.

# ప్రజలకు దసరా శుభాకాంక్షలు

## డీసీసీ అధ్యక్షులు శివసేనారెడ్డి



వనపర్తి అక్టోబర్ 20 (మనం ప్రతినిధి) : చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే ఈ దసరా పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నట్లు డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో తులతూగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ప్రజల మధ్య ప్రేమానురాగాలు, ఐక్యత వెల్లివిరిసి జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నానని స్పష్టం చేశారు. అలాగే ఈ విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, ప్రజలందరికీ విజయాలు చేకూర్చాలని ఒక ప్రకటనలో తెలిపారు.




# ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన కీర్తిప్రియ

## అభినందించి సన్మానించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి, అక్టోబర్ 20 (మనం ప్రతినిధి) : వనపర్తి మండలం రాజపేట గ్రామానికి చెందిన రెట్టల కీర్తిప్రియ ఎంబీబీఎస్‌లో 494 మార్కులు సాధించి సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సంపాదించింది. ఈ సందర్భంగా వనపర్తి పట్టణంలోని తన నివాసంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కీర్తిప్రియను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. రాజపేట గ్రామానికి చెందిన నర్మద, గంగాధర్ గౌడ్ దంపతుల కుమార్తె అయిన కీర్తిప్రియ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని మాజీ మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, ఉంగ్లం తిరుమల్, వెంకట్ సాగర్, మండల పార్టీ అధ్యక్షుడు కె.మాణిక్యం, రఘువర్ధన్ రెడ్డి, మాధవ్ రెడ్డి, రవిప్రకాష్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, చిట్యాల రాము, సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, హలీం తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి నాయక్ తండాలో దసరా పండుగ వేడుకలకు సర్వం సిద్ధం

## అక్టోబర్ 20న తుల్జా భవానీ పండుగ

## 22న మేరమ యాడి వేడుకలు

## సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు తండా పెద్దల నిర్ణయం

అచ్చంపేట, అక్టోబర్ 19 (మనం న్యూస్): నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలం జ్యోతి నాయక్ తండాలో దసరా పండుగ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. తండా సంప్రదాయాలు, ఆచారాలకు అనుగుణంగా ఈ నెల 20, 22 తేదీల్లో తుల్జా భవానీ, మేరమ యాడి పండుగలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు తండా పెద్దలు నిర్ణయించారు. తండా పెద్దల నిర్ణయం మేరకు అక్టోబర్ 20వ తేదీ మంగళవారం దశమి సందర్భంగా తుల్జా భవానీ పండుగను, అక్టోబర్ 22వ తేదీ గురువారం మేరమ యాడి పండుగను నిర్వహించనున్నారు. పండుగల సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, గిరిజన సంప్రదాయాల ప్రకారం వేడుకలను జరుపుకోనున్నారు.

**గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక**

జ్యోతి నాయక్ తండాలో తరతరాలుగా కొనసాగుతున్న ఈ పండుగలు గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి. పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలను కొనసాగిస్తూ అమ్మవార్ల పట్ల భక్తిశ్రద్ధలను చాటుకునేందుకు తండా ప్రజలు సిద్ధమవుతున్నారు. పండుగల సందర్భంగా తండాలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొననుంది.

**కుటుంబ సమేతంగా పాల్గొనాలని పిలుపు**

తండాకు చెందిన ప్రజలందరూ కుటుంబ సమేతంగా పండుగ వేడుకల్లో పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని తండా పెద్దలు కోరారు. అందరూ ఐకమత్యంతో కలిసి పండుగలను ఘనంగా నిర్వహించి, గిరిజన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# మచ్చలేని నాయకుడు మన ప్రధాని నరేంద్ర మోడీ

**వరుస విజయాలతో బిజెపి ప్రభుత్వం**

**ఘనంగా భారత ప్రధాని జన్మదిన వేడుకలు**

**జన్మదినం సందర్భంగా అనాథ వృద్ధులకు పండ్లు పంపిణీ**

**బిజెపి నాయకుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు**



ఉమ్మడి మహబూబ్ నగర్ అక్టోబర్ 19 (మనం బ్యూరో) : గత మూడు పర్యాయాల నుండి భారత ప్రధాని నరేంద్ర మోడీ వం-ౖసన విజయాలతో ముందుకు వెళుతూ, దేశంలో అన్ని సంబంధ వర్గాల ప్రజలకు బిజెపి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తున్నారని బిజెపి పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సేవ సంకల్ప అభియాన్ లో భాగంగా బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి బిజెపి, ఓబీసీ మూర్చ జిల్లా కార్యదర్శి వై రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి నాయకుడు గువ్వల బాలరాజు హాజరయ్యారు. ప్రధానంతరం ఈ సేవా కార్యక్రమంలో గువ్వల బాలరాజు మాట్లాడుతూ.... మన భారత దేశ ప్రధానమంత్రి విశ్వ నాయకుడన్నారు. బిజెపి ప్రభుత్వం దేశంలో ఏర్పడ్డ నాటి నుండి నేటి వరకు ఒక్క అవినీతి మరకలేని నాయకుడు మన ప్రధానమంత్రి అన్నారు. నిరంతరం దేశ అభివృద్ధి కోసమే పాటుపడుతూ, ప్రజల సంక్షేమం కోసం ముందుండే మహా నాయకుడు నరేంద్ర మోడీ అన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఎక్కడ ఎన్నికలు జరిగిన బిజెపి విజయ ఢంక మోగిస్తుందన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశాన్ని సుభిక్షంగా ఉంచుతున్నందుకే ప్రజలు విశ్వాసంతో బిజెపి ప్రభుత్వాన్ని గెలిపిస్తున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో నిలబడి గెలవలేక చతికిల్లపడి బిజెపిపై దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై, ఎన్నికల అధికారిపై లేనిపోని అపనిందలు వేస్తున్నారని ఆయన మండిపడ్డారు. నిరాధరణమైన ఆరోపణలతో చేసే య-ౖవతను తప్పుదోవ పట్టించాలని చూస్తే మొన్న జరిగిన ఉప ఎన్నికలలో ప్రజలు కాల్చి వాత పెట్టినట్లుగా కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ కూడా డిపాజిట్లు రాకుండా చేశారని ఆయన అన్నారు. కర్ణాటక, కేరళ లో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ఎన్నికల సక్రమంగా జరిగినట్లు మిగతావన్నీ అక్రమంగా జరిగినట్లు ఆరోపించడానికి కాంగ్రెస్ పార్టీకి సిగ్గు ఉండాలన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎలా గెలిచిందో దేశ ప్రజలకు తెలుపాలని ఈ సందర్భంగా కోరారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయం సాధిస్తుందని బిజెపి నాయకుడు గువ్వల బాలరాజు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్, రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకుడు బండికారి బాలాజీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొక్తాల రేనయ్య, పట్టణ అధ్యక్షుడు గండు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గంగినేని రవీందర్, దళిత మూర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ మాదిగ, యువమోర్చా నాయకులు సీతారాల శివచంద్ర గౌడ్, సభావట్ చందులాల్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మినుగ రాకేష్, బిజెపి పదర మండల అధ్యక్షుడు నీల రవి, బిజెపి పట్టణ అధ్యక్షుడు భూపని మధు, బిజెపి మహిళా నేతలు తేజస్విని, మహేశ్వరి, నిషాద్ బేగం, ఉప్పునుంతల మండల ఓబీసీ అధ్యక్షుడు శివశంకర్, దళిత మోర్చా అధ్యక్షుడు గాలిముడి రాము, ఓబిసీ నేత గోలి రేనయ్య, కరుణాకర్, నీలం రాజు, మాదాసు శ్రీను, అఖిల్ రెడ్డి, రాజు, రవి నాయకులతో పాటు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మిడ్జిల్‌లో దసరా నవరాత్రుల వేడుకలు

**మహిషాసుర మర్దిని రూపంలో అమ్మవారి దర్శనం!**

మిడ్జిల్, అక్టోబర్ 19 (మనం న్యూస్) : మండల కేంద్రంలో దసరా నవరాత్రుల వేడుకలు అత్యంత వైభవంగా, కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నవరాత్రుల తొమ్మిదవ రోజైన సోమవారం రోజున అమ్మవారు భక్తులకు శక్తి స్వరూపిణి అయిన మహిషాసుర మర్దిని రూపంలో దివ్య దర్శనమిచ్చారు. భక్తజన సందోహం మధ్య అమ్మవారి అలంకరణ కనులవిందుగా సాగింది. ఈ వేడుకల్లో భాగంగా జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు సమర్పించి, గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ గౌస్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిపల్లి నరేందర్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. వీరితో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి, అమ్మవారిని దర్శించుకుని తరించారు. భక్తుల 'జై మాతా ది' నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.





# వాసవి అమ్మవారికి ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు

**అమ్మవారి ఉత్సవ విగ్రహాల తాళిబొట్ల కోసం రూ.2,50,116 విరాళం**



అచ్చంపేట, అక్టోబర్ 19 (మనం న్యూస్): శరన్నవరాత్రి ఉత్సవాలు, దసరా పండుగను పురస్కరించుకుని అచ్చంపేట పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దంపతులు ఆలయానికి విచ్చేసి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ సంప్రదాయాల ప్రకారం ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గ ప్రజలపై శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. దసరా పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

**తాళిబొట్ల సమర్పణకు భారీ విరాళం**

అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు తాళిబొట్ల సమర్పణ కోసం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దంపతులు రూ.2,50,116 (రెండు లక్షల యాభై వేల నూట పదహారు రూపాయలు) విరాళంగా అందజేశారు. ఆలయ ఉత్సవాల నిర్వహణలో భాగంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు తాళిబొట్ల సమర్పణ కోసం ఈ విరాళాన్ని అందించడం పట్ల ఆలయ నిర్వాహకులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. అమ్మవారి పట్ల ఎమ్మెల్యే దంపతులు చూపుతున్న భక్తి, ఆలయ కార్యక్రమాలకు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే దంపతులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, వారు ప్రజలకు మరింత సేవ చేసే శక్తి, సామర్థ్యాలను అమ్మవారు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొని అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.



# రాజమహేంద్రవరంలో 8వ ప్రపంచ సాహితీ మహోత్సవం

**నవంబర్ 1న నిర్వహణ..**
**వాల్ పోస్టర్ ఆవిష్కరణ**



అచ్చంపేట, అక్టోబర్ 19 (మనం న్యూస్): ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ సాహిత్య వేదిక శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమహేంద్రవరంలో నవంబర్ 1వ తేదీన 8వ ప్రపంచ సాహితీ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ శ్రీ కళావేదిక నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు మండికారి బాలాజీ తెలిపారు. ఈ ప్రపంచ సాహితీ మహోత్సవానికి సంబంధించిన గోడపత్రికను బీసీ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సాదె రాజు చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాదె రాజు మాట్లాడుతూ "దేశ భాషలందు తెలుగు లెస్స" అనే మాటను నిజం చేస్తూ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఇంతటి ప్రతిష్టాత్మకమైన సాహితీ మహోత్సవాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. తెలుగు భాషకు ఎంతో గొప్ప చరిత్ర, సంస్కృతి, సాహిత్య సంపద ఉందని, తెలుగు భాష మాధుర్యం, గొప్పతనం వెలకట్టలేనిదని సాదె రాజు పేర్కొన్నారు. తెలుగు భాష అభివృద్ధి, పరిరక్షణ కోసం తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు మరిన్ని చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. భావితరాలకు తెలుగు భాష గొప్పతనాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**వేలాదిగా తరలిరానున్న సాహితీవేత్తలు**

శ్రీ శ్రీ కళావేదిక నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు మండికారి బాలాజీ మాట్లాడుతూ.. తెలుగు భాష వైభవాన్ని, తెలుగు సాహిత్య కీర్తిని దశదిశలా చాటుతున్న శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో, జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి ఈశ్వరీ భూషణం నిర్వహణలో ఈ మహోత్సవం జరగనుందని తెలిపారు. రాజమహేంద్రవరంలో జరిగే 8వ ప్రపంచ సాహితీ మహోత్సవానికి వేలాది మంది తెలుగు సాహితీకారులు, కవులు, రచయితలు, కళాకారులు పాల్గొననున్నారని బాలాజీ తెలిపారు. ఈ మహోత్సవం ద్వారా తెలుగు భాష, సాహిత్యం, కళలు, సంస్కృతికి అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కూడా పెద్దఎత్తున కవులు, రచయితలు, సాహితీవేత్తలు, కళాకారులు రాజమహేంద్రవరానికి తరలివెళ్లి ప్రపంచ సాహితీ మహోత్సవంలో పాల్గొననున్నారని తెలిపారు. తెలుగు భాషా సాహిత్యాన్ని భావితరాలకు అందించేందుకు, యువతలో సాహిత్యంపై ఆసక్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని బాలాజీ పేర్కొన్నారు. డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు నరసింహారావు, మాజీ కౌన్సిలర్లు మనోహర్, ఆకుల వెంకటేష్, మొక్తాల రేణయ్య, శ్రీ శ్రీ కళావేదిక జిల్లా కార్యదర్శి భీమాచారి, లక్ష్మణ్, శివాచారి, విష్ణు యాదవ్, రైటర్ వినయ్ మహేష్ తదితరులతో పాటు వందలాది మంది మహిళలు పాల్గొన్నారు.

# దుర్గామాత మంటపం వద్ద ముగ్గుల పోటీలు



చారకొండ,అక్టోబర్19(మనం న్యూస్) : చారకొండ మండల కేంద్రంలోని స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా నవరాత్రులు సందర్భంగా కనకదుర్గమ్మ మంటపం వద్ద ఆదివారం రాత్రి ఆడపడుచులతో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ఆడపడుచులు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులతో తమ తెలంగాణ సాంస్కృతిని, సృజనాత్మకతను చాటుకున్నారు. అమ్మవారి చిత్రాలు, సాంప్రదాయ సమానాలతో వేసిన ముగ్గులు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి.పోటీల అనంతరం విజేతలను నిర్వాహకులు ప్రకటించి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా రూ.3016,రెండో బహుమతిగా రూ.2016,మూడో బహుమతిగా రూ.1016 నగదును విజేతలకు అందజేశారు. గెలుపొందిన ఆడపడుచుల కు నగదుతో పాటు ప్రత్యేక బహుమతులు అందించారు.అంతేకాకుండా ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్క ఆడపడుచుకు చీరలను గిఫ్టుగా అందజేశారు.ఈ సందర్భంగా నిర్వాహ కులు మాట్లాడుతూ మహిళల్లో దాగి ఉన్న కళను వెలికితీసేందుకే ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.భక్తితో పాటు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవా లనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. స్వామి వివేకానంద యూత్ సభ్యులు,ఆడపడుచులు,భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల అధికారిపై చర్యలు తీసుకోవాలి

**పాలమూరు అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి తప్పులపై నిరసనగా హైదరాబాద్‌కు పాదయాత్ర**

**పాలమూరు ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటం**

**కాంగ్రెస్ నాయకుడు చలవగాలి రాఘవేంద్ర రాజ్**



మహబూబ్ నగర్, 19అక్టోబర్, (మనం న్యూస్) : 2023 సంవత్సరం లో పాలమూరు అసెంబ్లీ ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారి చేసినట్లు ఆరోపిస్తున్న తప్పులను నిరసిస్తూ హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల కార్యాలయం వరకు,పాదయాత్ర,చేపడుతున్నట్లు కాంగ్రెస్ నాయకుడు చలవగాలి రాఘవేంద్రరాజ్, వెల్లడించారు. సోమవారం మీడియాకు పలు విషయాలు వెల్లడించారు. జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయంల నుంచి మంగళవారం ఉదయం 10,గంటలకు పాదయాత్ర 30 మందితో కాలినడకన పాదయాత్ర ప్రారంభించి హైదరాబాద్ రాష్ట్ర ఎన్నికల కు కార్యాలయం వరకు చేరుకోనున్నట్లు ఆయన తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో జరిగినట్లు ఆరోపిస్తున్న తప్పులపై బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం సాధించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.పాలమూరు ప్రజలకు న్యాయం జరిగే వరకు, తమపోరాటాన్ని, కొనసాగిస్తామని రాఘవేంద్ర రాజ్ స్పష్టం చేశారు. జిల్లా ఎన్నికల అధికారుల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




# అమ్రాబాద్‌ను కరువు మండలంగా ప్రకటించాలి

**పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల పరిహారం చెల్లించాలి**

**ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన సీపీఎం నాయకులు**

అచ్చంపేట, అక్టోబర్ 19 (మనం న్యూస్): అమ్రాబాద్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున పంట నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం పార్టీ అమ్రాబాద్ మండల కార్యదర్శి ఎస్. మల్లేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్. మల్లేష్ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అమ్రాబాద్ మండలంలో పత్తి, మొక్కజొన్న పంటలు సాగు చేసిన రైతులు వర్షాభావ పరిస్థితుల కారణంగా పంట దిగుబడులు లేక పెట్టుబడులు కూడా తిరిగి రాని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఒక్కో ఎకరా పత్తి, మొక్కజొన్న సాగు కోసం రైతులు రూ.30 వేల నుంచి రూ.35 వేల వరకు పెట్టుబడి పెట్టారని, తీరా పంట చేతికి వచ్చే సమయంలో వర్షాలు లేకపోవడంతో తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. అప్పులు చేసి పంటలు సాగు చేసిన రైతులు పెట్టుబడులు తిరిగి రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతుల కష్టాలను ప్రభుత్వం గుర్తించి తక్షణమే ఆదుకోవాలని కోరారు.

**రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే**

వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని మల్లేష్ డిమాండ్ చేశారు. అమ్రాబాద్ మండలంలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి అమ్రాబాద్ మండల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. రైతుల పరిస్థితిని పరిశీలించి నష్టపరిహారం అందేలా కృషి చేయాలని కోరారు. రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్టాన్ని అంచనా వేయాలని, అర్హులైన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని సీపీఎం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు చెన్న కిష్టయ్య, బాలకృష్ణయ్య, కాంతయ్య, పర్వతాలు, ఎం. పర్వతాలు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం

కొత్తకోట, అక్టోబర్ 19 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కనిమెట్ట గ్రామంలో సోమవారం రేషన్ షాపుల వద్ద పేద కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముంత రామచంద్ర యాదవ్, గ్రామ రెవిన్యూ అధికారి రామ్మోహన్, ఉపసర్పంచ్ జయరాములు, వార్డు సభ్యులు నరుకుల కురుమూర్తి,బోయ పార్వతమ్మ సుధాకర్, వాకిటి కొండన్న, కురిటి అంజన్న, రేషన్ డీలర్ కవిత, భాగ్యమ్మ మాజీ సర్పంచ్ నరుకుల బాలన్న, గ్రామస్తులు వెంకటన్న, కర్నే అంజనేయులు, ఈశన్న, నాగన్న, బోయ్యా లక్ష్మమ్మ, నాగేంద్రమ్మ, దేవేంద్రమ్మ, ఆశ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.

# నెమళ్ల వేటపై అటవీ శాఖ మౌనం ఎందుకు?

**పది రోజులు దాటినా తేలని నిజాలు..**
**తనిఖీలతోనే సరిపెడతారా?**

**మైత్రి లైఫ్ సైన్సెస్ వ్యవహారంపై సమగ్ర విచారణ ఏది? బాధ్యులు ఎవరైనా చర్యలు తీసుకోవాల్సిందే!**



పాలమూరు అక్టోబర్ 19 (మనం న్యూస్) : జాతీయ పక్షి నెమళ్ల వేట ఆరోపణలు వెలుగులోకి వచ్చి పది రోజులు దాటినా.. దర్యాప్తు ఎక్కడిదాకా వచ్చింది? ఆధారాలు సేకరించారా? బాధ్యులను గుర్తించారా? లేక తనిఖీల పేరుతో కాలయాపన చేస్తున్నారా? మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండలం చిన్నవెల్లి గ్రామ పరిధిలోని మైత్రి లైఫ్ సైన్సెస్ సంస్థకు సంబంధించిన వ్యవసాయ పొలాల్లో నెమళ్లను వేటాడి చంపి, వాటి మాంసాన్ని వండుకొని తిన్నారనే ఆరోపణలు అటవీ శాఖ అధికారుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

**పది రోజులు గడిచినా పురోగతి ఏది?**

నెమళ్ల వేటకు సంబంధించి స్థానికంగా పలు ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ, ఇప్పటివరకు దర్యాప్తులో వెల్లడైన అధికారిక వివరాలపై స్పష్టత లేదు. సంఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారా? భౌతిక ఆధారాలు సేకరించారా? ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేశారా? అనుమానితులను గుర్తించారా? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది. జాతీయ పక్షి సంరక్షణకు సంబంధించిన ఇంత తీవ్రమైన ఆరోపణలపై దర్యాప్తు ఏ దశలో ఉందో ప్రజలకు తెలియకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఆరోపణలు వచ్చినప్పుడు స్పందించడం మాత్రమే కాదు.. వాటి వెనుక ఉన్న వాస్తవాలను వెలికితీయడం కూడా అధికారుల బాధ్యతే.

**తనిఖీలు చేశారు.. మరి ఫలితం ఏమిటి?**

సోమవారం మైత్రి లైఫ్ సైన్సెస్ సంస్థ పరిసరాల్లో అటవీ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించినట్లు సమాచారం. అయితే తనిఖీలు నిర్వహించడంతోనే బాధ్యత ముగిసిపోదు. ఆ తనిఖీల్లో ఏమైనా ఆధారాలు లభించాయా? తదుపరి విచారణలో ఎలాంటి చర్యలు చేపట్టారు? కేసు నమోదు చేశారా? అనే వివరాలను అధికారులు వెల్లడించాల్సి ఉంది. తనిఖీలు జరిగాయని చెప్పడం కంటే.. వాటి ద్వారా వెలుగులోకి వచ్చిన నిజాలేమిటో చెప్పడం ముఖ్యం. దర్యాప్తులో పురోగతి ఉంటే ప్రజలకు తెలియజేయాలి. ఆధారాలు లభించకపోతే ఆ విషయాన్ని కూడా స్పష్టం చేయాలి. అంతేకానీ, అనుమానాలు పెరుగుతున్నా అధికారిక సమాచారం బయటకు రాకపోవడం అనేక ప్రశ్నలకు తావిస్తోంది.

**మైత్రి యాజమాన్యం స్పందన..**
**బాధ్యులపై చర్యలకు సూచన!**

ఈ వ్యవహారంపై మైత్రి లైఫ్ సైన్సెస్ సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ స్పందించినట్లు సమాచారం. నెమళ్లను ఎవరైనా వేటాడి చంపినట్లు విచారణలో తేలితే, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవచ్చని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో సంస్థకు సంబంధం లేదని యాజమాన్యం చెబుతున్నట్లు సమాచారం. అయితే, ఈ స్పందనకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. సంస్థ యాజమాన్యం తమకు సంబంధం లేదని చెప్పడం ఒక అంశమైతే, ఆరోపణల్లో వాస్తవం ఉందా లేదా అనేది దర్యాప్తులో తేలాల్సిన మరో అంశం. సంస్థకు చెందిన పొలాల్లో ఘటన జరిగినట్లు ఆరోపణలు వచ్చినంత మాత్రాన యాజమాన్యాన్ని బాధ్యులుగా నిర్ధారించలేం. అదే సమయంలో, సంస్థకు సంబంధం లేదనే ప్రకటనతో విచారణను ముగించలేరు. ఎవరు తప్పు చేసినా ఆధారాల ఆధారంగా గుర్తించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సిందే.

**అటవీ శాఖకు సమాధానం చెప్పాల్సిన ప్రశ్నలు!**

నెమళ్ల వేట ఆరోపణలపై అటవీ శాఖ అధికారులు ఇప్పటికైనా స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా కేసు నమోదు, ఆధారాల సేకరణ, అనుమానితుల విచారణ, తదుపరి కార్యాచరణపై అధికారిక సమాచారం వెల్లడించాల్సిన అవసరం ఉంది. నెమలి భారత జాతీయ పక్షి. దానిని వేటాడినట్లు నిర్ధారణ అయితే వన్యప్రాణుల సంరక్షణ చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అందువల్ల ఈ వ్యవహారాన్ని సాధారణ ఆరోపణగా పరిగణించకుండా, నిష్పాక్షికంగా విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలి.

**చివరికి.. నిజాలు ఎప్పుడు బయటపడతాయి?**

చిన్నవెల్లి నెమళ్ల వేట ఆరోపణలపై పది రోజులు గడిచినా దర్యాప్తు పురోగతిపై స్పష్టత లేకపోవడంతో ప్రజల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అటవీ శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని విచారణ స్థితిగతులను వెల్లడించాలని, ఆరోపణల్లో వాస్తవం ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. జాతీయ పక్షి సంరక్షణ విషయంలో నిర్లక్ష్యానికి తావుండకూడదు. ఆరోపణలు నిజమైతే బాధ్యులకు చట్టప్రకారం శిక్ష పడాలి.. ఆధారాలు లభించకపోతే వాస్తవాలను స్పష్టం చేయాలి. నెమళ్ల వేట ఆరోపణలపై నిజానిజాలు తేల్చాల్సిన బాధ్యత అటవీ శాఖదే!

# నేటి ప్రజావాణికి 13 ఫిర్యాదుల స్వీకరణ

**ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి**

**ఉన్నాగర్ కర్నూల్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చెన్నయ్య**

ఉమ్మడి మహబూబ్ నగర్ అక్టోబర్ 19 (మనం బ్యూరో) : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, వినతులను అధికారులు సత్వరం పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చెన్నయ్య ఆదేశించారు. సోమవారం నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చెన్నయ్య, డీ.ఆర్.ఓ పాండు, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్ లతో కలిసి ప్రజల నుంచి అర్జీలు, వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 13 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# వాలీబాల్‌లో సత్తా చాటిన జ్యోతి నాయక్ తండా జట్టు!

**వంగురోనీపల్లిలో ఉత్సాహంగా ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్**

**విజేతలకు రూ.35 వేల నగదు బహుమతులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు**

అచ్చంపేట, అక్టోబర్ 19 (మనం న్యూస్): క్రీడాస్ఫూర్తి వెల్లివిరిసింది.. యువ క్రీడాకారుల ఉత్సాహం ఉరకలెత్తింది. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం వంగురోనీపల్లి గ్రామంలో మూడు రోజులుగా నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ఉత్సాహంగా ముగిసింది. ఈ పోటీల్లో జ్యోతి నాయక్ తండా జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. విజేత జట్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు నగదు బహుమతులు అందజేసి అభినందించారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలనే లక్ష్యంతో ఈ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ప్రథమ బహుమతిగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, ఆయన సతీమణి, సీబీఎం ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ రూ. 20 వేల నగదు బహుమతిని అందజేశారు.

**విజేతలకు నగదు బహుమతులు**

ప్రథమ బహుమతి: జ్యోతి నాయక్ తండా జట్టుకు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, డాక్టర్ చిక్కుడు అనురాధ తరఫున రూ. 20 వేల నగదు బహుమతి అందజేశారు. ద్వితీయ బహుమతి: అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆడపాల గోపాల్ రెడ్డి అందించిన రూ. 10 వేల నగదు బహుమతిని ద్వితీయ స్థానం సాధించిన జట్టు అందుకుంది. తృతీయ బహుమతి: మాజీ ఎంపీటీసీ రామాంజనేయులు అందించిన రూ. 5 వేల నగదు బహుమతిని తృతీయ స్థానం సాధించిన జట్టు అందుకుంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, జట్టుగా పనిచేసే మనస్తత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఇలాంటి టోర్నమెంట్ల నిర్వహణతో క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, గ్రామస్తులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కట్టమైసమ్మ దేవస్థానం పరిసరాల్లో సరికొత్త వెలుగులు

**స్ట్రీట్ లైట్లు ప్రారంభించిన చైర్మన్ ఎడ్ల నరేష్ యాదవ్**

**భక్తుల భద్రత, దేవాలయ సమగ్ర అభివృద్ధే ధ్యేయం: పాలక మండలి**

ఉప్పునుంతల అక్టోబర్ 19 మనం న్యూస్ : ప్రసిద్ధ కట్టమైసమ్మ దేవస్థానం పరిసరాల్లో భక్తుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన వీధి దీపాలను (స్ట్రీట్ లైట్లను) దేవస్థాన చైర్మన్ శ్రీ ఎడ్ల నరేష్ యాదవ్ పాలక మండలి సభ్యులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. కట్టమైసమ్మ తల్లి ఆశీస్సులతో, ఆలయ పరిసరాల్లో చీకట్లను పారద్రోలి వెలుగులు నింపాలనే సంకల్పంతో ఈ లైట్ల ఏర్పాటును చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎడ్ల నరేష్ యాదవ్ మాట్లాడుతూ, ప్రతిరోజూ అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు, ముఖ్యంగా వేకువజామున, రాత్రి వేళల్లో వచ్చే మహిళలు, వృద్ధులు, చిన్నారులు చీకటి కారణంగా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే అత్యవసర ప్రాతిపదికన ఈ స్ట్రీట్ లైట్లను ఏర్పాటు చేయించామన్నారు. "ప్రజా సేవే లక్ష్యం... దేవస్థాన అభివృద్ధే మా సంకల్పం" అనే నినాదంతో ఆలయాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దడానికి నిరంతరం శ్రమిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో భక్తుల కోసం మరిన్ని మౌలిక వసతులు, అభివృద్ధి పనులను సమష్టిగా చేపడతామని హామీ ఇచ్చారు. ఆలయ పరిసరాలు వెలుగులతో కళకళలాడటం పట్ల స్థానికులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. దేవస్థానం ప్రగతికి నిరంతరం తోడ్పాటునందిస్తున్న పాలక మండలి సభ్యులకు, దాతలకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా చైర్మన్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఆలయ పాలక మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, స్థానిక ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బ్రతికున్న వివక్ష... చనిపోయిన కుల వివక్షేనా?

**దళితులపై అగ్రవర్ణాల ఆగడాలు ఆపేదెవరు?**

**శవాన్ని పూడ్చి పెట్టే హక్కు లేకుండా పోతుంది!**

**చింతలపల్లి గ్రామంలో దళితుల స్మశాన వాటికకు అన్ని అడ్డంకులే**

**కొల్లాపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చంటి మాదిగ ఆరోపణ**



ఉమ్మడి మహబూబ్ నగర్ అక్టోబర్ 19 (మనం బ్యూరో) : దళితులకు అన్ని రంగాలలో సమాన హక్కులు స్వేచ్ఛ హక్కు ఉంటుందన్న సమాజంలో ఇంకా కుల వివక్షతో దళితులు అక్కడక్కడ అనేక ఇబ్బందులకు గురిచేస్తూ అనగా తొక్కుతున్నరని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చంటి మాదిగ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం చింతలపల్లి గ్రామంలో దళితులు కాటిక వెళితే కనీసం దాన సంస్కారాలు చేయడానికి కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి చంటి మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గ్రామంలో ఓ దళిత వ్యక్తి మరణిస్తే, మృతదేహాన్ని దళితులకు కేటాయించిన స్మశాన వాటికకు తీసుకు వెళ్లడానికి నోచుకోలేకపోతున్నారని ఆయన ఆరోపించారు. గతంలో దళితులు ఎవరు చనిపోయిన స్మశానక వాటికకు తీసుకువెళ్లి దాన సంస్కరాలు చేసి వచ్చేవారాన్ని తెలిపారు. గత మూడు సంవత్సరాల క్రితం స్మశాన వాటికకు దగ్గరలో ఓ పెత్తందారి ఉన్న భూమిని కబ్జా చేసుకుని, స్మశాన వాటికకు వెళ్లకుండా అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. మరణించిన వ్యక్తికి అంతిమ సంస్కారాలు నిర్వహించడానికి కూడా నోచుకోలేకపోతు న్నామని ఆయన అన్నారు. చనిపోయిన వ్యక్తిని స్మశాన వాటికకు వెళ్లడానికి కూడా దానికి అడ్డుకోవడం మానవత్వానికి వద్దామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమాజంలో ప్రతి మనిషికి గౌరవంగా జీవించే హక్కు ఉందని, అదేవిధంగా గౌరవంగా అంత్యక్రియలు నిర్వహించుకునే హక్కు కూడా ఉందని తెలిపారు. దళితులు మరణిస్తే కులం పేరుతో వివక్ష చూపడం సిగ్గుచేటుగా ఉ ందని ఆయన విమర్శించారు. దళితుల హక్కులను ఆటంకం కలిగించడం ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమన్నారు. తక్షణమే దళితులకు స్మశాన వాటికకు వెళ్లేందుకు గతంలో ఉన్న గారికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా మరణించినప్పుడల్లా జరుగుతున్న గట్లపై అధికారులు విచారణ జరిపి, ఎవరు అడ్డుపడుతున్నారు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో కుల వివక్షకు ఎలాంటి తావు లేకుండా శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని ఈ సందర్భంగా తెలిపారు. తక్షణమే దళితులకు జరుగుతున్న అన్యాయానికి మార్గం చూపించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామంలో మళ్లీ దళితులపై స్మశాన వాటికకు వెళ్లకుండా పెత్తందారులు అడ్డుపడితే పెద్ద ఎత్తున దళిత సంఘాలు ముందుకొచ్చి సమస్య పరిష్కారం కోసం పోరాడుతుందన్నారు. ఈ ప్రాంతంలో, గ్రామంలో ఎక్కడైనా దళితులపై వివక్ష జరుగుతే తక్షణమే వారి పక్షాన ఎమ్మార్పీఎస్ నిలబడుతుందని పేర్కొన్నారు.



# టీజీపీఎస్సీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

మహబూబ్‌నగర్, అక్టోబర్ 19, మనం ప్రతినిధి : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఆధ్వర్యంలో ఈ నెల 24, 26 తేదీల్లో నిర్వహించనున్న కంప్యూటర్ ఆధారిత నియామక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్ర వెంకటేశం జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అసిస్టెంట్ సైంటిస్ట్ (గ్రేడ్-II, అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టుల భర్తీకి తొలిసారిగా కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సోమవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పరీక్షల ఏర్పాట్లపై ఆయన జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. పరీక్షా కేంద్రాల్లో కంప్యూటర్లు, ఇంటర్నెట్ కనెక్టివిటీ, నిరంతర విద్యుత్ సరఫరా, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతి 24 మంది అభ్యర్థులకు ఒక ఇన్విజిలేటర్‌ను నియమించి, సిబ్బందికి ముందస్తు శిక్షణ ఇవ్వాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదని స్పష్టం చేశారు. అభ్యర్థులకు రవాణా, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 640 మంది అభ్యర్థులకు పరీక్షలు మహబూబ్‌నగర్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సమావేశంలో పాల్గొన్న రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. మహబూబ్‌నగర్‌లోని జయప్రకాష్ ఇంజినీరింగ్ కళాశాల, ఎం.ఎస్. ఎస్ ఇన్ఫోటెక్, ఫాతిమా విద్యాలయాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 24, 26 తేదీల్లో ఉదయం, సాయంత్రం రెండు సెషన్లలో మొత్తం 640 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల్లో సాంకేతిక సదుపాయాలను ముందుగానే తనిఖీ చేయాలని, చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్ల నియామకాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సిబ్బంది కొరత తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులకు తాగునీరు, మరుగుదొడ్లు, ప్రథమ చికిత్స వంటి సదుపాయాలు కల్పించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతోపాటు 144 సెక్షన్ అమలు చేయాలని సూచించారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే కేంద్రాల్లోకి అనుమతించాలని, పరీక్షల నిర్వహణలో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశించారు. పరీక్షలు ప్రారంభమైనప్పటి నుంచి ముగిసే వరకు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ. శ్రీనివాసులు, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు, పరీక్షా కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగడిపేటలో ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు

**అమ్మవారిని దర్శించుకున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**

చందూరు, అక్టోబర్ 19: (మనం న్యూస్ ) : చందూరు మున్సిపాలిటీ పరిధిలోని చారిత్రాత్మక అంగడిపేటలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ కనకదుర్గ అమ్మవారిని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ప్రముఖ నాయకులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి దర్శించుకున్నారు. శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ కార్యనిర్వాహకులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకల్లో శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చనలు, హారతులు సమర్పించి రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో మరియు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ తల్లిని ప్రార్థించారు. ఈ సందర్భంగా యూత్ అసోసియేషన్ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అంగడిపేటలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులతో అంగడిపేట కిటకిటలాడింది. యువత సేవలు: స్థానిక యువత ఏకమై పండగను అత్యంత నిబద్ధతతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం అభినందనీయం అని జాజుల శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు.





# కొత్రలో సద్దుల బతుకమ్మ సంబరాలు

**తెలంగాణ సాంస్కృతి అద్దం**

**పట్టేలా రంగురంగుల పూలతో బతుకమ్మల అలంకరణ**

**ఆడపడుచుల ఆటపాటలతో అంబరానంటిన బతుకమ్మ సంబరాలు**

వెల్దండ అక్టోబర్ 19 (మనం న్యూస్) తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా ఆడపడుచులు రంగురంగుల వస్త్రాలు ధరించి తీరొక్క పూలతో పుడమి తల్లి పులకరించే విధంగా రంగురంగుల సద్దుల బతుకమ్మను తయారుచేసి బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని కొత్ర గ్రామంలో గ్రామ సర్పంచ్ శాంపూరి శారద చెన్నయ్య ఆధ్వర్యంలో గ్రామ ఊరు మధ్యలో అమ్మవారు నవరాత్రులతోపాటు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ఆడపడుచులు, గ్రామ ప్రజలు, గ్రామ వార్డు మెంబర్లు సత్యం, కాంగ్రెస్ నాయకులు వసంతపు రాజు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.




# ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల ఆందోళన బాట

### ఏడో రోజుకు రిలే దీక్షలు.. గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు

**ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్**

నారాయణపేట అక్టోబర్ 19(మనం న్యూస్): జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ టీజీ ఎన్‌హెచ్‌ఎం జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం ఏడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని వివేకానంద పార్క్ నుంచి గాంధీజీ, అంబేద్కర్ విగ్రహాల వరకు నిరసన ర్యాలీ నిర్వహించి, విగ్రహాల వద్ద వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఎం జిల్లా గౌరవ అధ్యక్షుడు బిక్షపతి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఉద్యోగులు ఇప్పటికీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాల్లో అభద్రత మధ్య విధులు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందించి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, వారి సేవలకు తగిన గుర్తింపు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం యూనియన్ అధ్యక్షుడు ప్రసాద్, నాయకులు వెంకటరమణ, డాక్టర్ నరసింహారావు నగరి, మోనేష్ చారి, కిరీటి, స్రవంతి, రామలింగమ్మ, వెంకటేష్, సత్యమ్మ, సౌందర్య, శ్వేతశ్రీ, భగవతి, శృతి, మాధవి, శ్రీలత, అనురాధ, విరోజ, అర్చన, తిరుపతి, చందన, సత్యజ, ఇందిర, సావిత్రమ్మ, ఆశాజ్యోతి, రేణుక, మహేంద్ర, ఆశబీ, సంతోష్, అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ శంఖారావాన్ని విజయవంతం చేయాలి

### ఈ నెల 25న జడ్చర్లలో ఉమ్మడి పాలమూరు జిల్లా బ్రాహ్మణ సమ్మేళనం

### నారాయణపేట జిల్లా బ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

**రాష్ట్ర నాయకులు కొల్లూరు భీంసేన్ రావ్**



నారాయణపేట అక్టోబర్ 19(మనం న్యూస్) : బ్రాహ్మణ ఆర్గనైజేషన్ ఫర్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన జడ్చర్లలో నిర్వహించనున్న ఉమ్మడి పాలమూరు జిల్లా బ్రాహ్మణ శంఖారావం కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు కొల్లూరు భీంసేన్ రావ్ పిలుపునిచ్చారు. జడ్చర్లలోని వాసవి కళ్యాణ మండపంలో మధ్యాహ్నం 2 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం పట్టణంలోని సుభాష్ రోడ్డులో ఉన్న స్వామి శాంతానంద సభా మండపంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్ర మానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, బ్రాహ్మణ ఆర్గనైజేషన్ ఫర్ సోషల్ సర్వీస్ రాష్ట్ర అధ్యక్షులు, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాసు హాజరుకానున్నట్లు భీంసేన్ రావ్ వెల్లడించారు. ఉమ్మడి పాలమూరు జిల్లా పరిధిలోని బ్రాహ్మణ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

### నారాయణపేట జిల్లా నుంచి భారీగా తరలిరావాలి

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్రాహ్మణ శంఖారావం కార్యక్రమానికి నారాయణపేట జిల్లా నుంచి బ్రాహ్మణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని భీంసేన్ రావ్ కోరారు. ముఖ్యంగా బ్రాహ్మణ మహిళా సంఘం సభ్యులు, భజనా మండలి సభ్యులు కార్యక్రమంలో పాల్గొని జిల్లా బ్రాహ్మణుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా బ్రాహ్మణ సంఘం పెద్దలు సంగ్వార్ గోపీనాథ్ రావ్, కంసాన్‌పల్లి రఘునాథ్ రావ్, ఆయుర్వేద వైద్యులు ఉట్కూర్ విశ్వావసు పురోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలి

### జిల్లా ప్రజలకు కలెక్టర్ ప్రియాంక దసరా శుభాకాంక్షలు



నారాయణపేట, అక్టోబర్ 19(మనం న్యూస్) : విజయదశమి పర్వదినం ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పండుగలు ప్రజల మధ్య ప్రేమాభిమానాలను పెంపొందించడంతో పాటు ఐకమత్యాన్ని చాటుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, ప్రశాంతమైన జీవితం గడపాలని, జిల్లాలోని ప్రజలందరి జీవితాల్లో విజయాలు, సంతోషాలు వెల్లివిరియాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విజయదశమి పండుగ ప్రతి కుటుంబానికి శుభాలను తీసుకురావాలని పేర్కొన్నారు

# మక్తల్ ప్రయోజనాలను విస్మరిస్తే ఉద్యమం తప్పదు!

**ఊట్కూర్‌ను ముంపు గ్రామంగా ప్రకటించాలి**

**సాగునీటిపై శ్వేతపత్రం విడుదల చేయాలి**

**మక్తల్-నారాయణపేట రహదారి పనులు వెంటనే ప్రారంభించాలి**

**మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి**



నారాయణపేట అక్టోబర్ 19(మనం న్యూస్): నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా ఊట్కూర్ చెరువు విస్తరణ, కట్ట ఎత్తు పెంపు ప్రతిపాదనల నేపథ్యంలో గ్రామానికి ముంపు ప్రమాదం పొంచి ఉందని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఊట్కూర్‌ను ముంపు గ్రామంగా ప్రకటించి ప్రజల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనును కలిసి వినతిపత్రం అందజేశారు. ఎత్తిపోతల పథకం ద్వారా మక్తల్ నియోజకవర్గంలో ఎన్ని చెరువులను నింపుతారు, ఎన్ని ఎకరాలకు సాగునీరు అందిస్తారనే వివరాలను ప్రభుత్వం శ్వేతపత్రం ద్వారా వెల్లడించాలని కోరారు. కొడంగల్‌కు సాగునీరు అందించే క్రమంలో మక్తల్ నియోజకవర్గం నీటితోపాటు భూములను కూడా కోల్పోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టి అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.

### గుంతల రహదారితో ప్రజలకు ఇక్కట్లు రూ.237 కోట్లతో శంకుస్థాపన చేసినా ముందుకు సాగని పనులు..

మక్తల్--నారాయణపేట ప్రధాన రహదారి దుస్థితిపై మాజీ ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారి అభివృద్ధిని డిమాండ్ చేస్తూ 30 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. రహదారిపై గుంతల కారణంగా వాహనదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అత్యవసర సమయాల్లో అంబులెన్సులు సైతం సకాలంలో చేరుకోలేకపోతున్నాయని పేర్కొన్నారు. రహదారి నిర్మాణ పనులకు రూ.237 కోట్లతో శంకుస్థాపన చేసినప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడంపై అసహ్యం వ్యక్తం చేశారు. నాలుగు నెలల క్రితం 170 గుంతలు ఉన్నాయని చెప్పగా, మంత్రి సీతక్క పర్యటన సమయానికి వాటి సంఖ్య 700కు చేరిందని తెలిపారు. అయినప్పటికీ గుంతల పూడ్చివేతకు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రహదారి పనులు ప్రారంభించి పూర్తి చేయాలని, లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

### ఉట్కూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

ఎల్‌నినో ప్రభావంతో ఉట్కూరు మండలంలోని గ్రామాల్లో వర్షపాతం తగ్గి పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటలు సాగు చేసిన రైతులు పెట్టుబడులు కూడా తిరిగి పొందలేని పరిస్థితి నెలకొందని, పత్తి, వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ప్రతి రైతుకు ఎకరాకు రూ.10 వేల చొప్పున పంట నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుధాకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రహ్మాన్, తరుణ్, ఆనంద్ రెడ్డి, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు కోరం శివారెడ్డితో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబా భవాని ఆలయంలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

**9వ రోజు మహిషాసురమర్దినీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు**

నారాయణపేట అక్టోబర్ 19 (మనం న్యూస్): ధన్వాడ మండల కేంద్రంలోని అంబా భవాని ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం తొమ్మిదో రోజు అమ్మవారిని మహిషాసురమర్దినీ దేవిగా సర్వాంగసుందరంగా అలంకరించారు. ప్రత్యేక అలంకరణలో కొలువుదీరిన అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు ప్రభాకర్ రావు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

